


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY



నూతన సంవత్సర శుభాకాంక్షలు

2025

పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 113 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 2 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


### భారత్- పాక్ అణు స్థావరాల

## వివరాలు మార్పిడి



న్యూఢిల్లీ : భారత్, పాకిస్తాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

ఒక దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ''దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్తాన తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కాశ్మీర్ సమస్యతో పాటు ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది

మిగతా 2లో..

### సుప్రీంకోర్టు కమిటీ ఆహ్వానానికి

## ఎస్‌కెఎం తిరస్కరణ




**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : రైతుల నిరసనపై ఈ నెల 3న జరగనున్న సుప్రీంకోర్టు ప్యానెల్ సమావేశానికి వచ్చిన ఆహ్వానాన్ని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) తిరస్కరించింది. అలాగే, రైతులు కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన సమస్యలపై పోరాడుతున్నారని, కోర్టు జోక్యాన్ని అంగీకరించటం లేదని తెలిపింది. కనుక ఇందులో కోర్టుకు ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. శంభు, ఖానౌరీ సరిహద్దుల్లో ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో పది నెలలకు పైగా రైతుల ఆందోళనలు జరుగుతునున్నాయి. సమస్యలపై చర్చించడానికి ఈ నెల 3న సమావేశానికి హాజరు కావాలని అత్యున్నత న్యాయస్థానం ప్యానెల్ ఆహ్వానించినప్పటికీ, బుధవారం పంచకులలో జరిగిన ఎస్‌కెఎం సమావేశంలోని నిర్ణయాన్ని ప్రకటించింది. పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ న్యాయమూర్తి నవాబ్ సింగ్ అధ్యక్షతన సుప్రీంకోర్టు 2024 సెప్టెంబర్‌లో కమిటీని ఏర్పాటు

మిగతా 2లో..

### రక్షణ రంగ సంస్కరణల

## సంవత్సరంగా 2025

### రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** : కొత్త సంవత్సరం రక్షణ రంగ సంస్కరణల సంవత్సరంగా వుంటుందని భారత్ బుధవారం ప్రకటించింది. త్రివిధ బలగాల మధ్య సహకారం, సమన్వయాన్ని మరింత పెంపొందించేందుకు సమగ్ర థియేటర్ కమాండ్‌లకు వెసులుబాటు కల్పించడమే లక్ష్యంగా వుందని భారత ప్రభుత్వం పేర్కొంది. తద్వారా భారత్ మిలిటరీని సాంకేతికంగా అత్యంత ఆధునికమైన యుద్ధ శక్తిగా రూపొందించడం కీలకమని పేర్కొంది. రక్షణ పరికరాల సమీకరణ ప్రక్రియలను, పద్ధతులను మరింత సులభతరం చేయడం, సకాలంలో జరిగేలా చూడడం, కీలకమైన పక్షాల మధ్య మరింత లోతైన సహకారం వుండేలా చూడడం, వున్న వనరులను గరిష్టంగా ఉపయోగించుకునేలా

మిగతా 2లో..

### పవన్ దూకుడు..

## సీమ సిత్రాలు మారుతాయా..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఒకప్పుడు.. ఐపీఎస్ వ్యాస్.. అనంతపురం ఎస్పీగా ఉన్న సమయంలో దూకుడు ప్రదర్శించారు. కక్ష పూ రిత రాజకీయాలు సాగే సీమలో మార్పులు తెచ్చేదిశగా ప్రయత్నాలు చేశారు. ఇక, ఆ తర్వాత పనిచేసిన వారు కొందరు.. ఇదే ప్రయత్నాలు చేశారు. మరీ ముఖ్యంగా కడప ఎస్పీగా పనిచేసిన సమయంలో హెచ్‌జే దొర(తర్వాత కాలంలో డీజీపీ అయ్యారు) కూడా ఇలానే ఉక్కుపాదం మోపారు. వారు

మిగతా 2లో..

### పురందేశ్వరికి

## కేంద్ర మంత్రి పదవి?



### ఏపీ బీజేపీకి కొత్త చీఫ్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కేంద్ర మంత్రి కానున్నారా? ఆమె స్థానంలో పార్టీకి కొత్త చీఫ్ వస్తున్నారా? అంటే కమలనాథులు ఔనని అంటున్నారు. త్వరలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని, జాతీయ కార్యవర్గంతోపాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కూడా కొత్త అధ్యక్షులు వస్తారనే టాక్

మిగతా 2లో..

### పాలనపై ఈ స్పీడ్ చాలదు..

## గేర్ మార్చాలి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : నూతన సంవత్సరం పురస్కరించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళిక పై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. గత ఐదేళ్లూ చీకట్లు అలుముకున్న రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని, ఈ స్థితిలో మరింత వేగంగా అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా అంతా తనతో కలిసి పని చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ తర్వాత మంగళగిరి పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు గత ఏడాది జరిగిన ఎన్నికలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. రాష్ట్ర చరిత్రను తిరగరాసే విధంగా ప్రజల తీర్పునిచ్చారని, వారు ఇచ్చిన తీర్పు ప్రకారం తాను నడుచుకుంటానని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలిచ్చిన తీర్పు మేరకు వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అంతా పనిచేయాలని ముఖ్యమంత్రి


మిగతా 2లో..

### విశాఖ స్టీల్ ఊపిరి తీసి..

## మిట్టల్‌కు ఊడిగమా?

### 'ఉక్కు' ఉద్యోగులకు 4 నెలలుగా జీతాల్లేవు..

### ఏర్పాటు కాని మిట్టల్ ఉద్యోగుల జీతాలపై కసరత్తా?



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్** ఎప్పుడైనా, ఎక్కడైనా కొత్త పరిశ్రమ, ఫ్యాక్టరీ ఏర్పాటవుతుందంటే ఉద్యోగాలు, పెట్టుబడులు వచ్చి ఆ ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందంటూ ఎవ్వరైనా స్వాగతిస్తారు. కానీ అనకాపల్లి జిల్లా నక్కపల్లికి రాబోయే ఆర్సెలార్ మిట్టల్ మాత్రం తద్విరుద్ధమైనదనే చెప్పాలి. తూర్పుతీరాన ఉన్న ఏకైక విశాఖ ఉక్కును బలి కోరుతోంది. ఈ మిట్టల్‌కు బైలదిల్లా నుంచే గనులు రావాలి. విశాఖ స్టీల్‌కు అందుకే రా మెటీరియల్‌ను ఆపేశారన్నది తేలిపోయింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రూ. 160 కోట్లు ఖర్చు చేసి ఏలేరు రిజర్వాయర్ నుంచి కాలువ తవ్వి నీటిని పొందుతోంది. అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు చేస్తామని చెప్తున్న అర్సెల్లార్ మిట్టల్‌కు ఈ నీటినే వాడేందుకు 'స్కెచ్'ను మోడీ సిద్ధం చేసినట్లు

మిగతా 2లో..

## మిర్చి ధర పతనం

### కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నా పెరగని రేటు

### కొత్త సరుకు వచ్చినా కదలని పాత నిల్వలు

### దిక్కుతోచని స్థితిలో రైతులు



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్** : గుంటూరు మార్కెట్ యార్డులో మిర్చి ధరలు అంతకంతకూ పడిపోతున్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభమైనా పాత నిల్వలు కదలడం లేదు. కొత్త సరుకుకు ధర పలకడం లేదు. మరోవైపు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వలు పేరుకుపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి ఆర్డర్లు తగ్గాయని

మిగతా 2లో..



## రాజధాని పనులకు టెండర్లు

### ఐదు ప్రాజెక్టులకు పిలిచిన సిఆర్‌డిఏ

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** : రాజధాని అమరావతిలో సుమారు రూ. 2677 కోట్లతో ఐదు ప్రాజెకుటల పనులు చేపట్టేందుకు టెండర్లను బుధవారం సిఆర్‌డిఏ ఆహ్వానించింది. ప్రపంచబ్యాంకు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు(ఏడిబి) ఫైనాన్స్‌తో ఈ పనులు చేపడుతున్నట్లు టెండర్ల డాక్యుమెంట్లలో పేర్కొన్నారు. ఈ నెలలోనే పనులు కాంట్రాక్టర్లకు అప్పగించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేయాలని నిర్ణయించారు. రోడ్లు, డ్రెయిన్లు, నీటి సరఫరా, సీవరేజీ, యుటిలిటీ డక్ట్స్, భూగర్భ పవర్‌లైన్లు, పునర్వినియోగ నీటిలైన్లు, పచ్చదనం, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు చేపట్టనున్నారు. దీనిలో భాగంగా ప్లానింగ్ జోన్ 1ఏలోని నెక్కల్లు పరిధిలో రూ. 448 కోట్లతో, 1బిలో రూ. 588.04 కోట్లతో పనులు

మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## నిజాయితీ ఏదీ?

మణిపూర్‌లో చోటుచేసుకున్న అమానవీయ హింసాకాండపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ చెప్పిన క్షమాపణల్లో నిజాయితీ ప్రశ్నార్థకంగా మారింది. 2024వ సంవత్సరపు చివరి రోజున ఆయన ఈ ప్రకటన చేసిన తరువాత కూడా కాంగ్‌పోక్సి జిల్లాలో సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ కుకి మహిళలపై విరుచుకుపడ్డారని, ఈ దాడిలో పెద్ద సంఖ్యలో మహిళలు గాయపడ్డారని వార్తలు వచ్చాయి. ఈ సంఘటనపై బీరేన్‌సింగ్ నామమాత్రంగా కూడా స్పందించకపోవడంతో ఆయన చిత్తశుద్ధి ఏపాటిదో తేలిపోయింది. పైగా తన క్షమాపణలపై సందేహాలు వ్యక్తం చేసిన వారిపై ఆయన విరుచుకుపడ్డారు. గతంలో ఎప్పుడో జరిగిన సంఘటనలను ఏకరవు పెట్టారు. అప్పటి పాలకులను ఇప్పటి ఘోరాలకు కారకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ఆయన బరితెగింపునకు నిదర్శనం. గడిచిన ఏడాది కాలమంతా హింసాకాండ చోటుచేసుకుందని ఆయన చెప్పారు. కాని, నిజానికి 2023 మే మూడవ తేదీ నుండి మణిపూర్‌లో హింసాకాండ రగిలింది. అంటే ఒకటిన్నర సంవత్సరంపైగానే! ప్రభుత్వ లెక్కల ప్రకారమే, అప్పటి నుండి 865 కాల్పుల సంఘటనలు చోటుచేసుకున్నాయి. 250 మందికి పైగా మరణించారు. 5,600 ఆయుధాలను, 35 వేల మందుగుండు సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇంత ఘోరం జరుగుతున్నా ఏమాత్రం పెదవి విప్పని ఆయన, ఇప్పుడు విచారం వ్యక్తంచేశారు! 'గత సంఘటనలు' మరచిపోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తన పాలనలో జరిగిన అత్యంత దారుణమైన జాతి హననాన్ని అదుపు చేయడంలో వైఫల్యానికి క్షమాపణలు చెప్పడానికి, పశ్చాత్తాపం వ్యక్తం చేయడానికి ఒక రాష్ట్ర ముఖ్యమంత్రికి ఒకటిన్నర సంవత్సరాల కంటే ఎక్కువ సమయం ఎందుకు పట్టింది? ఈ ఏడాదిన్నర కాలంలో మన దేశంతో పాటు, ప్రపంచంలోని వివిధ దేశాల్లో విస్తృతంగా పర్యటించిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మణిపూర్‌కు మాత్రం ఎందుకు వెళ్లలేదు? అక్కడి బాధితులను ఓదార్చడానికి ఆయన ఎందుకు సిద్ధపడలేదు. ఈ నిష్క్రియత్వంపై దేశమంతా విమర్శలు వెల్లువెత్తినా మోడీ నామమాత్రంగా కూడా ఎందుకు స్పందించలేదు? మణిపూర్ వాసులు ఆయన దృష్టిలో భారతీయులు కాదా? తమ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి మొక్కుబడిగా స్పందించిన తరువాతైనా ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ఇంతకాలపు తమ నిర్లక్ష్య వైఖరికి దేశ ప్రజలకు వివరణ ఇస్తారా? పెదవి చివరి నుండైనా క్షమాపణలు కోరుతారా? అత్యున్నత స్థాయి నుండి ఆ మాత్రపు కనీస స్పందన లేకుంటే ఎలా? ప్రజల్లో విశ్వాసం ఎందుకు కలుగుతుంది? క్షమాపణలు చెప్పిన తరువాత బీరేన్‌సింగ్ ఏం చేయనున్నారు? ప్రజల్లో నమ్మకం కలగాలంటే దారుణాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీరిలో అత్యధికులు బిజెపికి చెందినవారేనని అన్ని నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి సన్నిహితులమీద కూడా ఆరోపణలు వచ్చాయి. వీరందరిపైనా ఆయన చర్యలు తీసుకోగలరా? హింసాకాండను నివారించాల్సిన అధికార యంత్రాంగం కూడా పెద్దఎత్తున మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడిన సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. వాటికి బాధ్యులైన అధికారులను బీరేన్‌సింగ్ ప్రభుత్వం శిక్షించగలదా? ఇంఫాల్ ఆర్చి బిషప్ డొమినిక్ లూమెన్ చెప్పిన సమాచారం ప్రకారం హింసాకాండ మొదలైన మే 3వ తేదీన మొదటి 36 గంటల్లోనే 249 చర్చిలు దగ్ధంచేశారు. ఈ దాడుల వెనుక మతపరమైన లక్ష్యాలు కూడా ఉన్నాయని, అధికార పార్టీ మద్దతుదారులే ఈ దాడులు చేశారని ఆయన ఆరోపించారు. దాడులకు భయపడి వేలాదిమంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నివాసగృహాలు వదిలి పారిపోయారని సంఘటనలు జరిగిన తేదీలతో సహా రాయిటర్స్ ఒక నివేదికను వెలువరించింది. ఈ నేపథ్యంలో శాంతిని నెలకొల్పడమే లక్ష్యంగా కనీసం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించే చొరవనైనా ముఖ్యమంత్రి చూపగలరా? రెండు వైరి శిబిరాలుగా మారిపోయిన మెయితీ-కుకీ తెగలకు చెందిన వారిని కనీసం కలిసి కూర్చోబెట్టి మాట్లాడగలరా? శాంతి కమిటీ వేసి ఆ దిశలో ప్రజలను సమీకరించగలరా? ఈ చర్యలు తీసుకునే సంకల్పం అసలు బీరేన్‌సింగ్ ప్రభుత్వానికి ఉందా? ఇవేవీ లేకుండా ఊరికే క్షమాపణ చెబితే ఏ ప్రయోజనమూ ఉండదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## వివరాలు మార్పిడి

వరుసగా 34వ సారి" విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. 1988 డిసెంబర్ 31న అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా ఇరుదేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. ఒప్పందం ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.

## ఎస్‌కెఎం తిరస్కరణ

చేసింది. పంజాబ్-హర్యానా సరిహద్దులో కొనసాగుతున్న రైతుల నిరసనలపై సుప్రీంకోర్టు నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, తదనుగుణంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతులతో చర్చలు జరపడంపై మంత్రిని అడిగినప్పుడు "సుప్రీంకోర్టు జైసే నిర్ణరు దే రహా హై, ఉస్కే హిసాబ్ సే కార్యవాహి హెూగీ (సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం)" అని మంత్రి అన్నారు. ఆందోళన చేస్తున్న రైతులు తమతో చర్చలు జరపాలని కేంద్రాన్ని అభ్యర్థించగా, ప్రస్తుతం సుప్రీం కోర్టు ఈ అంశాన్ని పరిశీలిస్తోందని మంత్రి పేర్కొన్నారు. కాగా, మరోవైపు వైద్య సహాయం తీసుకునేలా రైతు నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌ను ఒప్పించే ప్రయత్నాలను పంజాబ్ ప్రభుత్వం బుధవారం కూడా కొనసాగించింది. దీనికి సంబంధించి రైతు నాయకులతో కూడా చర్చలు జరిగాయని మాజీ అదనపు డిజిపి జస్కరన్ సింగ్ చెప్పారు. గత కొన్ని రోజులుగా జస్కరన్ సింగ్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ బృందం దల్లేవాల్‌ను వైద్య సహాయం తీసుకోవాలని ఒప్పించేందుకు అనేక ప్రయత్నాలు చేసింది. అయితే దీనికి ఆయన నిరాకరిస్తునే వస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపితేనే తాను వైద్యం తీసుకుంటానని స్పష్టం చేశారు.

## సంవత్సరంగా 2025

చూడడం ఈ సంస్కరణల లక్ష్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. రక్షణ సన్నద్ధతను కనివినీ ఎరుగని రీతిలో ముందుకు తీసుకెళ్ళడానికి ఈ సంస్కరణలు పునాది వేస్తాయని చెప్పారు. 21వ శతాబ్దంలో ఎదురవుతున్న పెను సవాళ్ళ మధ్య దేశ భద్రత, సార్వభౌమాధికారానికి హామీ కల్పిస్తాయని చెప్పారు. సైన్యం, వైమానిక, నావికా దళాల సామర్థ్యాలను సమ్మిళితం చేస్తూ యుద్ధాలు, సైనిక ఆపరేషన్ల సమయంలో వున్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి వీలుగా సమగ్ర థియేటర్ కమాండ్ మోడల్ పనిచేస్తుందని చెప్పారు. ఈ ప్రణాళిక కింద ప్రతి థియేటర్ కమాండ్ కింద మూడు యూనిట్లు పనిచేస్తాయి. ఇవన్నీ కలిసి ఒకే యూనిట్‌గా పనిచేస్తాయి. ప్రస్తుతం త్రివిధ దళాలకు వేర్వేరుగా కమాండ్‌లు వున్నాయి. రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

## సీమ సిత్రాలు మారుతాయా..!

ప్రయత్నించినా.. కొంత వరకు మాత్రమే మార్పు తీసుకువచ్చారు. తర్వాత.. యథాప్రకారం మామూలే అయింది. అంతేకాదు..ఐపీఎస్‌లు కూడా టార్గెట్ అయ్యారు. తిలాపాపం తలా పిడికెడు అన్నట్టుగా వ్యాస్ దారుణ హత్యలో అప్పటి సీమ నేత ల హస్తం కూడా ఉంది. కట్ చేస్తే.. ఆ తర్వాత.. చంద్రబాబు సీఎంగా కొంత మార్పు కోసం ప్రయత్నం చేశారు. అభివృద్ధి బాటపట్టించారు. పాఠశాలలు ఏర్పాటు చేశారు. విద్యకు దూరంగా ఉన్న సీమ గ్రామాలను చైతన్యం చేశారు. దీంతో మరికొంత తగ్గింది. కానీ, వేళ్లూనుకున్న కక్ష పూరిత రాజకీయాలు మాత్రం ఎక్కడా సమసి పోలేదు. ఇక, వైసీపీ హయాంలో అయితే.. ఇవి మరోసారి పెరిగాయనే చెప్పాలి. ఎవరికి వారు తమ హవా చలాయించు కునేందుకు చేసిన ప్రయత్నంలో సీమ జిల్లాల్లో మరోసారి.. కక్షపూరిత రాజకీయాలు.. హత్యలు కొనసా గుతున్నాయి. ఇక.. ఇప్పుడు వీటిని అంతం చేస్తానంటూ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెబుతున్నారు., ఎంపీడీవో జవహర్‌బాబు పై దాడి జరిగిన తర్వాత.. అక్కడ పర్యటించిన పవన్.. సీమ రూపు రేఖలు మారుస్తానని.. కక్ష పూరిత రాజకీయాలు లేకుండా చేస్తానని చెబుతున్నారు. కానీ, ఇది అంత సాధ్యమయ్యే పనికాదు. తరతరాలుగా వేళ్లూనుకున్న కక్ష పూరిత రాజకీయాలు.. నేతల మధ్యే ఎక్కువగా ఉన్నాయి. ఆ ఇంటిపై కాకి.. ఈ ఇంటిపై వాలకూడదన్న రేంజ్లో ఇక్కడ నాయకులు రె చ్చిపోతూ ఉంటారు. పైగా ఇసుక, మద్యం సహా పరిశ్రమల విషయంలోనూ పోటీ తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో సీమ సరిచేస్తానంటూ.. పవన్ ముందుకు వచ్చినా.. ఆయన కూటమి పార్టీల నుంచేపరీక్షలు ఎదురయ్యే అవకాశం అయితే.. మెండుగా ఉంది. మార్పు మంచిదే అయినా.. ఇప్పటికిప్పుడు మార్పు రాదనేది సీమ రాజకీయాలు బాగా తెలిసిన వారు చెబుతున్న మాట. మరి పవన్ ఏం చేస్తారో చూడాలి.

## కేంద్ర మంత్రి పదవి?

నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ బీజేపీ అధ్యక్షురాలిగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి వ్యవహరస్తున్నారు. ఆమె ఆధ్వర్యంలోనే రాష్ట్ర బీజేపీ కూటమి కట్టి అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. అంతకుముందు ప్రభుత్వంపై వెన్నుచూపని పోరాటం చేసిన పురందేశ్వరి.. బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం తీసుకువచ్చారు. దీంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 అసెంబ్లీ, మూడు పార్లమెంటు సీట్లను గెలుచుకున్నారు. పోటీ చేసిన స్థానాల్లో రెండు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో మాత్రమే బీజేపీ ఓడిపోయింది. ఇక ఎన్నికలు అయిన అనంతరం పురందేశ్వరికి కేంద్ర మంత్రి వర్గంలో చోటిస్తారని భావించారు. కానీ, అధిష్టానం అనూహ్యంగా నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాసవర్మను కేంద్ర సహాయ మంత్రిగా చాన్స్ ఇచ్చింది. ఇక సంక్రాంతి తర్వాత జరిగే విస్తరణలో పురందేశ్వరికి మంత్ర యోగం పట్టనుందని అంటున్నారు. సంక్రాంతి తర్వాత బీజేపీ జాతీయ కార్యవర్గం ఏర్పాటుకానుంది. ప్రస్తుత అధ్యక్షుడు జేపీ నడ్డా కేంద్ర మంత్రవర్గంలో చేరడంతో పార్టీకి నూతన అధ్యక్షుడిని నియమించాల్సివుంది. అదేవిధంగా తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా కేంద్ర మంత్రివర్గంలో ఉండటంతో ఆ రాష్ట్రానికి కొత్తగా అధ్యక్షుడిని నియమిస్తారని చాలా కాలంగా ప్రచారం ఉంది. అదేవిధంగా ఏపీకి కొత్త అధ్యక్షుడిని నియమించి పురందేశ్వరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకుంటారని చెబుతున్నారు. %ూశ్రీంశీ =ము౦% – కొత్త ఏడాదిలోనూ కేసీఆర్ జగన్ గురించే ! ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం పలువురి పేర్లు పరిశీలిస్తోందని చెబుతున్నారు. కేంద్ర మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, అదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పార్టీ సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. సుజనా చౌదరి 2014-18 వరకు మోదీ మంత్రివర్గంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలో చేరారు. అదేవిధంగా అదోని ఎమ్మెల్యే పార్థసారథి ప్రస్తుతం పార్టీ వాయిస్ ను బలంగా వినిపించడంలో ముందున్నారు. మరోనేత మాజీ ఎమ్మెల్సీ పీవీఎస్ మాధవ్ తొలి నుంచి పార్టీనే నమ్ముకుని ఉన్నారు. పార్టీ క్రమశిక్షణకు కట్టుబడే నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. ఇదేకోవలో సీనియర్ నేత పురిఘళ్ల రఘురామ్ కు ఆర్ఎస్ఎస్ ఆశీస్సులు ఉన్నాయి. అయితే రఘురామ్ తప్పించి మిగిలిన ముగ్గురి మధ్య ఎక్కువ పోటీ ఉందని అంటున్నారు. మరోవైపు కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి రాష్ట్ర క్యాబినెట్ పదవిని ఆశించారు. అందువల్ల ఆయనకు పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తోంది. అయితే ఆయన పార్టీ బాధ్యతలు తీసుకోడానికి సిద్ధపడతారా? అన్నది సందేహాస్పదంగా మారింది. మిగిలిన ఇద్దరిలో పార్థసారథి లేక మాధవ్ ల్లో ఎవరో ఒకరు పార్టీ కొత్త అధ్యక్షుడు అయ్యే అవకాశం ఉందని సమాచారం.

## గేర్ మార్చాలి

చంద్రబాబు పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరం కొత్త ఆలోచనలు కొత్త విధానాలకు నాంది పలకాలని చెప్పిన చంద్రబాబు గత ఐదేళ్లలో పూర్తిగా పాలనలో విధ్వంసం జరిగిందని గుర్తు చేశారు. ఆ ఐదేళ్లు పూర్తిగా చీకట్లోనే ఉన్నాం, అసలు ఏం చేయాలో కూడా అర్థం కానంత విధ్వంసం సృష్టించి పోయారు. అధికారులకు అంతా తెలుసు, ఏ శాఖ రివ్యూ చేసిన అంతా నాశనమే నిర్వీర్యమే అలాంటి పరిస్థితుల్లో పాలను మొదలుపెట్టే ఆరు నెలల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాం, ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టాం, ఈ ఆరు నెలల పాలనలో పెన్షన్లను పెంచాం, అన్నా క్యాంటీన్లను ప్రారంభించాం, దీపం పథకం కింద ఉచిత సిలిండర్లను అందజేశాం, 15కు పైగా కొత్త పాలసీలు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాండ్ ను పునరుద్ధరించాం, పెట్టుబడులను తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. జూన్ 12న ఎన్డీఏ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసిన నుంచి ఈరోజు వరకు ఆంధ్రప్రదేశ్లో ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ఒప్పందాలు కూడా జరిగాయి. తమ ప్రభుత్వం కొత్త పాలసీలతో రాష్ట్ర బ్రాండ్ ను పునరుద్ధరించడం వల్ల ఎన్నో పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ కంపెనీ రూ.1.40 లక్షల కోట్లు, ఎన్టీపీసీ రూ. 1.85 లక్షల కోట్లు, రిలయన్స్ టాటాతో కలిపి గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులుగా రూ.83 వేల కోట్లు, బిపిసిఎల్ రూ.96,862 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయని చెప్పారు. అదే విధంగా ఐటీ రంగంలో ప్రతిష్టాత్మక టిసిఎస్, గూగుల్ వంటి కంపెనీలు మన రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. అయితే ఈ స్పీడు సరిపోదని, గేరు మార్చాలని, ఇంకా చాలామంది అధికారులు గత ప్రభుత్వం లో ఉన్నట్లే నిద్రపోతున్నారని అసంతృప్తి వ్యక్తం చేసిన చంద్రబాబు, అధికారులు గత ప్రభుత్వ జాడ్యాన్ని వదిలించుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం తనతో కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ఉండే సచివాలయ ఉద్యోగి నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు అంతా కలిసి పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధిస్తామని చెప్పిన చంద్రబాబు, ఈ ఆరు నెలల్లో జీరో నుంచి మొదలుపెట్టి అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. మెరుగైన ఫలితాలు సాధించాలంటే అధికారుల రొటీన్ గా వర్క్ చేయకూడదని వినూత్న ఆలోచనలు అమలు చేయాలని పిలుపునిచ్చారు. మనసుంటే మార్గం ఉంటుంది, అన్నిటికీ డబ్బే అవసరం లేదు, కొత్త ఆలోచనలు ఆవిష్కరణలతో అనేక పనులు అవుతాయి, ఆర్థికేతర అంశాలతో ప్రజల అవసరాలను వెంటనే తీర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు తనకు రాష్ట్ర సమగ్రాభివృద్ధి ముఖ్యమన్న చంద్రబాబు విపక్ష వైసిపి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇంకా విషం చిమ్మాలని, ఆ పార్టీ నేతలు బుద్ధి లేకుండా ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో ఎక్కువగా ఉత్తరాంధ్ర రాయలసీమలకే ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. విజన్ 2047 ప్రవేశపెట్టిన తమ ప్రభుత్వం 2029 లోగా ఏం చేయాలో అది చేస్తామని, మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను 100% అమలు చేస్తామని ప్రకటించారు. "నేను అధికార యంత్రాంగాన్ని పక్కన పెట్టను. వారిని గౌరవిస్తాను. కానీ మీరు పని చేయాలి. విజన్ సాకారంలో మీ సహకారం, భాగస్వామ్యం ఎంతో అవసరం. టెక్నాలజీని వాడుకుని చిత్తశుద్ధితో సంకల్పంతో పనిచేస్తే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా అందరం కలిసి పనిచేద్దాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.

టాలీవుడ్‌పై చంద్రబాబు ఇంట్రస్టింగ్ కామెంట్స్: సంక్రాంతికి ఏపీ సానుకూలమే?!

తెలుగు చలన చిత్ర పరిశ్రమ వ్యవహారం.. హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఇటీవల పుష్ప-2 ప్రీమియర్ షో విడుదల సందర్భంగా హైదరాబాద్‌లో చోటు చేసుకున్న రచ్చ అనంతర పరిణామాలు.. కాక రేపుతున్నాయి. ముందస్తు షోలకు అనుమతి ఇచ్చేది లేదని.. టికెట్ ధరలను కూడా పెంచేది లేదని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చెప్పుకొచ్చారు. అంతేకాదు.. తాను ఆ సీటులో ఉన్నంత వరకు కూడా.. టికెట్ల ధరలు పెరగబోవన్నారు. ఈ పరిణామాలు టాలీవుడ్‌ను దిగ్భ్రాంతిలోకి నెట్టాయి. పైకి ఇది చిన్న సమస్యే అని పైకి చెబుతున్నా.. వచ్చే సంక్రాంతి సీజన్‌ను చూసుకుంటే మాత్రం ఇది టాలీవుడ్‌కు పెద్ద సమస్యే. అయితే.. అందరూ మౌనంగానే ఉన్నారు. ఎవరూ పైకి ఏమీ మాట్లాడడం లేదు. ఇదిలావుంటే.. టాలీవుడ్ విషయంలో ఏపీ సంగతేంటి? అనేది ఇటీవల చర్చకు వచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పుష్ప-2 రచ్చ జరిగినా.. ఏపీలో ఎలాంటి ప్రకటనలూ రాలేదు. ప్రభుత్వ నేతలు అందరూ మౌనంగా ఉన్నారు. అయితే.. తాజాగా సీఎం చంద్రబాబు టాలీవుడ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్లో ఇప్పుడు చిత్రపరిశ్రమ జోరుగా ముందుకు సాగుతోందని.. గతంలో టీడీపీ ప్రభుత్వం వేసిన పునాదులు ఇప్పుడు మార్కెట్‌ను కూడా పెంచాయని ఆయన అన్నారు. ఈ మాటన్నది కేంద్రం అమరావతిలోనూ చిత్ర పరిశ్రమను ఎంకరేజ్ చేస్తామని చెప్పారు. ప్రపంచ స్థాయిలో చిత్ర పరిశ్రమకు మార్కెట్ వచ్చేలా ఇక్కడి పరిస్థితులు మారుతాయని చెప్పారు. అయితే.. ఇప్పటికిప్పుడు సినీ పరిశ్రమపై తాను ఏమీ చెప్పలేనన్నారు. దీనిని బట్టి.. వచ్చే సంక్రాంతి సమయానికి మాత్రం ఏపీ సర్కారు టాలీవుడ్ విషయంలో సానుకూలంగానే ఉండే అవకాశం ఉందని తెలుస్తోం ది. వెంకటేష్, బాలయ్య, రామ్ చరణ్ సహా పలువురు పెద్ద హీరోల సినిమాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో వారికి అడ్వాన్స్ మూవీ ప్రదర్శనలు, టికెట్ల ధరలు పెంచుకునే సౌలభ్యం ఉండే అవకాశం ఉందని..చంద్రబాబు సానుకూలంగానే ఉన్నారన్న సంకేతాలు వస్తున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## మిట్టల్‌కు ఊడిగమా?

సమాచారం. విశాఖ స్టీలు ప్లాంట్‌లో నాలుగు నెలలుగా 12 వేల మంది పర్మినెంట్ ఉద్యోగులకు జీతాల్లేకపోవడంతో వారి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయి. వీరి బాధలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదు. పైగా, ఏర్పాటే కాని మిట్టల్ కంపెనీలోని ప్రతి కార్మికునికీ ప్రతి నెలా రూ.5,000 చొప్పున కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికి ఫైలు సిద్ధమైపోయింది. ఇలా విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై అతిపెద్ద కుట్ర వ్యూహానికి కేంద్రం తెగబడితే, రాష్ట్రంలోని టిడిపి కూటమి పార్టీలు మోడీకి 'జీ హుజూర్' అంటూ మిట్టల్‌కు ఊడిగం చేయడానికి 'సిద్ధమయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గడిచిన ఆరు నెలల్లో ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా, అక్కడే మీడియా ఎదుట విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై చర్చించామని ఒక మాటైనా చెప్పేవారు. ఈసారి పర్యటనలో 'ఉక్కు' మాటే వినపడలేదు. అంతా మిట్టల్ భజనే కనిపించింది. వినిపించింది. విశాఖ ఉక్కుపై కుట్రలు చూస్తే%ూ% తొలుత స్టీల్ ప్లాంట్ వాటాలను పోస్కోకు ఇవ్వజూశారు. అదాని గంగవరం పోర్టును అడ్డం పెట్టుకుని ఉక్కు పరిశ్రమను ఇబ్బందుల్లో పెట్టారు. తర్వాత జిందాల్‌ను తెచ్చి ఒక ఫర్నేస్‌ను అప్పగించి స్టీల్‌ప్లాంట్‌ను కట్టబెట్టాలని చూశారు. ఇలా విశాఖ ఉక్కును అష్టదిగ్బంధం చేసి ఊపిరి తీసెయ్యాలని పాలకులు కుట్రలు చేస్తూనే ఉన్నారు.

**పవన్ మౌనమేలనోయి? :** తాను ప్రశ్నించడానికే పార్టీని పెట్టానని పదేపదే చెప్పుకునే జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్%ూ% 'మిట్టల్‌కు మైన్స్ ఇచ్చినప్పుడు వైజాగ్ స్టీల్ గురించి ప్రశ్నించలేరా? రా మెటీరియల్ ఇవ్వకుండా ఉక్కును ఎండగట్టేసి మిట్టల్‌కు ఎలా ఇస్తారు? అని అడగలేదెందుకు?' అంటూ విశాఖ, ఉత్తరాంధ్ర ప్రాంత కార్మిక, కర్షక ప్రజానీకం అంతా 'కూటమి'పై ఆగ్రహంతో ఉంది. విశాఖ ఎంపీ భరత్‌ను ఐదు లక్షల మెజారిటీతో, స్టీల్ ప్లాంట్ పరిధిలోని గాజువాక ఎంఎల్ఎ పల్లా శ్రీనివాస్‌ను లక్షకుపైగా మెజారిటీతో గెలిపించినా వీరికేమీ పట్టడం లేదు. మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు అవసరమైన ఇనుప ఖనిజాన్ని ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల గనుల నుంచి సరఫరా చేసేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర, మన రాష్ట్ర పాలకులు చర్చలు జరుపుతున్నారు. ఈ పరిశ్రమ ఉక్కు ఉత్పత్తుల ఎగుమతుల కోసం సముద్ర తీరంలో ఒక ఓడరేవును కూడా నిర్మిస్తారంటూ ఊదరగొడుతున్నారు. రూ.70 వేల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ రానుందని, 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే ప్రచారకర్తగా మారారు.

**మిట్టల్‌కు భూముల పందేరం :** కె లోకనాథం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

మిట్టల్‌కు వేల ఎకరాల భూముల పందేరం చేయడానికి, నడుస్తున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పీక నులిపేసేందుకు పాలకులు చూస్తున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో పిసిపిఐఆర్ కోసం భూ సేకరణ చేయగా ప్రజల్లో వ్యతిరేకత రావడంతో కారిడార్ కోసం మార్చారు. ఎపిఐఐసి వారు ఈ భూములు తీసుకుని మిట్టల్‌కి పందారం చేయాలని చూస్తున్నారు. మిట్టల్‌కు పోర్టును కూడా ఇవ్వాలని డిజైన్‌లో ఉంది. ఇక్కడ కట్టేందుకు అవకాశం లేదని రక్షణ వ్యవహారాల ఎన్ఎఓ అధికారులు వెల్లడిస్తున్నారు. ఎస్ఇజడ్, ఫార్మాల్లో పర్మినెంట్ ఉద్యోగాల్లేవు. నిర్వాసితులకు ఆర్ కార్డుల్లేవు. స్టీల్‌ప్లాంట్‌లో 16 వేల ఆర్‌కార్డులిచ్చి 8,600 మందికి మాత్రమే ఉద్యోగాలిచ్చారు. పాలకుల ప్రయోజనాల కోసం తప్ప, మిట్టల్ వస్తే ప్రజలకు ఒరిగిందేమీ లేదు. సిపిఎం అందుకే వ్యతిరేకిస్తోంది.

## మిర్చి ధర పతనం

ఇతర రాష్ట్రాల్లో కూడా మిర్చి సాగు పెరిగిందని చెబుతూ గత కొంతకాలంగా మిర్చి ధరలను వ్యాపారులు దిగ్గొస్తున్నారు. గతేడాది కన్నా ఈ ఏడాది ధరలు మరింత తగ్గాయి. 20 రోజుల నుంచి కొత్త సరుకు గుంటూరు యార్డుకు వస్తోంది. ప్రధానంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన కొన్ని ప్రాంతాలతోపాటు రాయలసీమ నుంచి బుధవారం 40 వేల టిక్కిలు యార్డుకు వచ్చాయి. అన్ని రకాల మిర్చి సగటు కనిష్ట ధర రూ.7,500 మాత్రమే ఉంది. గరిష్ట ధర మేలు రకాలకు రూ.16,500, సాధారణ రకాలకు రూ.14,500కు మించలేదు. గతేడాది ఇదే రోజుల్లో క్వింటాలుకు సగటు కనిష్ట ధర రూ.12 వేలు, గరిష్ట ధర రూ.20 వేల వరకు పలికింది. ప్రస్తుతం క్వింటాలుకు అన్ని రకాల ధర రూ.4 వేల నుంచి ఐదు వేల వరకు తగ్గింది. పేరెన్నికైన స్పెషల్ వెరయిటీలు తేజ, బాడిగ ధరలు కూడా భారీగా తగ్గాయి. తేజ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.16,500 ఉంది. బాడిగ కనిష్ట ధర రూ.7,500, గరిష్ట ధర రూ.13,500 లభించింది. దేవనారు డీలక్స్ కనిష్ట ధర రూ.8,500, గరిష్టం ధర రూ.15 వేలు వచ్చింది. కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేసుకున్న ఎసి కామన్ వెరైటీలకు క్వింటాలుకు సగటు కనిష్ట ధర రూ.7,500 వేలు, గరిష్ట ధర రూ.13,500 మాత్రమే లభించింది. స్పెషల్ వెరైటీలు తేజకు కనిష్ట ధర రూ.8 వేలు, గరిష్ట ధర రూ.16,500 వచ్చింది. గతేడాది సీజన్ ముమ్మరంగా సాగుతున్న తరుణంలో మార్చి తర్వాత ధరలు బాగా తగ్గడంతో భవిష్యత్తులో మంచి ధరలు వస్తాయని ఆశించి రైతులు కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేసుకున్నారు. ఇప్పటికీ కోల్ట్ స్టోరేజీల్లో దాదాపు 18 లక్షల వరకు నిల్వలు ఉన్నట్టు అధికారులు తెలిపారు. కొత్త సరుకుకు ధర రావడం లేదని, పాత నిల్వలను అయినకాడికి అమ్ముకోక తప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

## రాజధాని పనులకు టెండర్లు

నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలతోపాటు అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాలకు సంబంధించి నేలపాడు,లో పరిధిలో 12 అంతస్తుల ఎత్తుతో నిర్మించిన 18 టవర్లలో విద్యుత్, లిఫ్టులు, గ్రీనరీ వంటి పనులను రూ.434 కోట్లతో చేపట్టనున్నారు. వీటికి సంబంధించి 22వ తేదీలోపు టెండర్లు దాఖలు చేయాల్సి ఉంటుంది. తుళ్లూరు, అబ్బురాజుపాలెం, రాయపూడి గ్రామాల పరిధిలో పూలింగ్ జోన్ 5డిలో సదుపాయాల కల్పనకు రూ.603 కోట్లతో మరొక టెండరు పిలిచారు. పైగ్రామాలతోపాటు దొండపాటు, బోరుపాలెం, గ్రామాల పరిధిలో 5బి జోన్లో సదుపాయాలకు రూ.603.14 కోట్లతో పనులు చేపట్టేందుకు టెండర్లు ఆహ్వానించారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామని చెబుతున్న ప్రభుత్వం దానికి అనుగుణంగా వేగంగా ప్రక్రియను ప్రారంభించింది. ఈ పనులను కూడా ఏడాదిన్నరలోపు పూర్తి చేయనున్నారు. ప్రపంచబ్యాంకు ఇస్తున్న నిధులకు ఆరేళ్లలో గ్రేస్ పీరియడ్ ముగియడనుండటంతో అప్పటిలోపు పనులు పూర్తిచేసి పన్నులు వసూలు చేసే విధంగా చూడాలని సిఆర్‌డిఏ అధికారులు ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ఉన్న భూములకు ఆస్తిపన్ను రాకపోయినా విఎల్‌టి రూపంలో అయినా ఎంతోకొంత ఆదాయం వస్తుంది. ఇవి కాకుండా ప్రైవేటు సంస్థలు ఏర్పాటైతే వాటి నుండి కొంత ఆదాయం వస్తుందని అంచనాలు రూపొందించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ




### ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఇంట

## కొత్త సంవత్సర వేడుకలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం కేంద్రం ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం వైభవంగా నిర్వహించారు. తొలిగా తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం మాజీ ఇంఛార్జి దింగవత నేత వరుపుల రాజా విగ్రహానికి సత్యప్రభ తన పిల్లలు, నేతలు సహా పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలను ప్రారంభించారు. ఎమ్మెల్యే స్వగృహం ప్రాంగణంలోని ఏర్పాటు చేసిన సమావేశంలో వేదికపై కొత్త సంవత్సరం కేకును కోసి సభికులకు పంచారు. నియోజకవర్గం వ్యాప్త గ్రామాల నుంచి వచ్చిన తెలుగు దేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు, శ్రేణులు, పార్టీ, వరుపుల అభిమానులు, ప్రజలూ ఎమ్మెల్యేకు స్వర్ణ కిరీటాన్ని అలంకరించి, గజ పుష్ప మాలలతో అలంకరించి, స్వర్ణ ఖడ్గాన్ని బహూకరించి అభినందించి ఆమె పట్ల ఉన్న ప్రేమ అభిమానాలు, కృతజ్ఞతలను ప్రకటించు కున్నారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే ప్రజలు పూల దండలు, పూల గుత్తులకు బదులుగా పేద విద్యార్థులకు ఉపకరించేలా పెన్నులు, నోటు పుస్తకాలను తీసుకు రావాలని మంగళవారం ప్రకటించిన ఎమ్మెల్యే ఆవిధంగా తెచ్చిన బహుమతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి సత్యప్రభ ప్రసంగించారు. ప్రతీ ఒక్క సభికునికి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు కూడా తెలిపారు. ప్రతీ ఒక్కరి కుటుంబాల్లో ఆనందం, సంతోషాలు, శుభాలు వెల్లువిరియాలని ఎమ్మెల్యే సత్యప్రభ ఆకాంక్షించారు. ఐదేళ్ల కష్టానికి ఫలితం ఎన్డిఎ కూటమి విజయంతో ప్రభుత్వం ఏర్పాటు. ఈ ఎన్డిఎ కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించు కుందాం. నియోజకవర్గాన్ని ప్రగతి పదంలో నడిపించు కునేందుకు మీరందరూ భాగస్వాములు అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉన్నానని ఆమె తెలిపారు. ఎమ్మెల్యే ఇంట ఈ నూతన సంవత్సర వేడుకల్లో ఎన్.డి.ఎ. పార్టీల శ్రేణులు, ప్రజలతోపాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పాత్రికేయ సంఘాల సభ్యులూ, వాణిజ్య, వ్యాపార రంగాల ప్రముఖులు, గుత్తేదారులు పాల్గొన్నారు. వీరందరికీ మధ్యాహ్నం ప్రేమ పూర్వకమైన విందును ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఏర్పాటు చేశారు.

### అభిమానులు,శ్రేయోభిలాషుల మధ్య

## “మేడా” నూతన సంవత్సర వేడుక







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో అభిమానులు , పార్టి సెక్యూలర్స్,శ్రేణుల మధ్య మేడా శ్రీనివాస్ అత్యంత కోలా హలంగా నూతన సంవత్సర వేడుక జరుపుకున్నారు. జనాలు తండోప తండాలుగా ఉదయం నుండి,మధ్యాహ్నం వరకు మేడా శ్రీనివాస్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తో వారి అభిమానాన్ని చాటుకున్నారు.మేడా ను కలిసిన పెద్దలు ,తల్లులు,అక్క చెల్లిళ్లు నీకు అధికారం దక్కిన నాడే అంటరానితనం నిర్మూలింపబడి సమ సమానత్వం అమలు జరుగుతుందన్నారు. సంపద అన్ని వర్గాల ప్రజల దరికి చేరుతుందని ఉద్విఘ్న బరితంగా మేడా శ్రీనివాస్ ను ధీవించి ఆశీర్వదించారు. వేద బ్రాహ్మల ఆధ్వర్యంలో మేడా శ్రీనివాస్ కు వేదాఆశీస్సులు తో ధీవించారు.అనంతరం మేడా ను పూల బుకేలతోను,పూల దండలు తోను,శాలువాలతోను సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ లంక దుర్గా ప్రసాద్,సిమ్మా దుర్గారావు, పెండ్యాల కామరాజు,ఎం డి హుస్సేన్,డి వి రమణ మూర్తి,కొత్తపల్లి భాస్కర రామం,దుడ్డే సురేష్ ,వర్ధనపు శరత్ కుమార్ ,దుడ్డే త్రినాథ్,కొల్లి సత్య నారాయణ,గుడ్ల సాయి దుర్గా ప్రసాద్,బసా సోనియా , మాసా అప్పాయమ్మ,వాడపల్లి జ్యోతిష్,బత్తెన వెంకటేశ్వర రావు,బత్తెన శివన్నారాయణ, గొల్లపూడి సాగర్, అడ్డాల భాస్కర్ (సి టి ఆర్ ఐ బాచి),బేతాల శ్రీనివాసరావు,కొవ్వూరి శ్రీనివాస రెడ్డి,బత్తుల సత్యనారాయణ, కొల్లిమళ్ళ శ్రీనివాసరావు, గోదావరి క్లాత్ వర్కర్స్ యూనియన్ సభ్యులు , ఆర్యాపురం ఆటో కార్మిక యూనియన్ సభ్యులు తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో

## నూతన సంవత్సర వేడుకలు



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు ముమ్మిడివరంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. నియోజకవర్గ నలుమూలల నుండి శాసనసభ్యుల వద్దకు నాయకులు కార్యకర్తలు అధికారులు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తాళ్ళరేవుకు చెందిన దడాల బుజ్జిబాబు ఎమ్మెల్యే కు నూతన సంవత్సర గ్రీటింగ్స్ తెలిపారు. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ ఆయురారోగ్యాలు నింపాలని, అందరూ క్షేమంగా ఉండాలని, భగవంతుడు అందరినీ క్షేమంగా చూడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### పేపరు మిల్లులో కీచక అధికారి

## అరాచకాలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎంతో ఘన చరిత్ర కలిగిన రాజమండ్రి పేపర్ మిల్లులో ఒక ఉన్నతాధికారి అరాచకాలకు, కామవాంఛకు ఉద్యోగులు బలవుతున్నారని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు ఆరోపించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 3 సంవత్సరాలుగా పేపర్ మిల్లులో జరుగుతున్న అత్యాచారాలు, అరాచకాలతో ఇందులో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు అభద్రతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీలో ఉన్న ఒక ఉన్నత ఉద్యోగి అరాచకాలకు అంతు లేకుండాపోతోందన్నారు. అతడి వల్ల గత రెండేళ్లలో ఒక పర్మినెంట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఉద్యోగులు 40 ఏళ్ళు నిండకుండానే అర్ధాంతరంగా చనిపోయారంటే అతడి వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళా ఉద్యోగులు అతడికి కనపడడానికి భయపడుతున్నారని తెలిపారు. కొద్దికాలం క్రితం ఒక కాంట్రాక్ట్ మహిళా కార్మికురాలికి పర్మినెంట్ జాబ్ ఇస్తానని, ఇల్లు కొనిస్తానని చెప్పి ఆమె ఇంటికి వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపారు. బాధితురాలు ఈ విషయాన్ని సంస్థలో సీనియర్ ఆఫీసర్స్‌కు తెలియజేసినా అతడికి భయపడి ఆమెకి ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. దీంతో ఆ మహిళా ఉద్యోగి బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 10న ఫిర్యాదు చేస్తే పలుకుబడి, డబ్బు ఉపయోగించి పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని తెలిపారు. ఇలాంటి కామాంధులను కంపెనీలో నుండి తొలగించి అక్కడ పనిచేసే మహిళలకి న్యాయం చేయకుంటే ప్రజలు, పేపరు మిల్లు కార్మికులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని కొండబాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో గారా నూకరత్నం, ఆవాల సునీత, గారా కుమార్, బూసి సత్యనారాయణ, మారు జగదీష్, పెదపూడి లోవరాజు, దుర్గ, కె.సిద్ధు, జి.గోపి పాల్గొన్నారు.

## కోటి ఆశల కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.. ఆదిరెడ్డి ఇంట కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

### తరలి వచ్చిన ప్రముఖులు, కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కోటి ఆశలతో మనమంతా నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టామని,ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ ఆకాంక్షించారు. తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే ఆదిరెడ్డి ఇంట నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 8 గంటల నుంచే నూతన సంవత్సర వేడుకలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. రాజమండ్రి ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, ఆర్యాపురం బ్యాంక్ పాలకవర్గం మరియు సిబ్బంది, రుడా కార్యాలయ సిబ్బంది, నగర పాలక సంస్థ వాటర్ సప్లై సిబ్బంది, టింబర్ అసోసియేషన్, ఆటో కన్సల్‌టెన్సీ, రేషన్ డీలర్స్ అసోసియేషన్, ఏవీఏ రోడ్డు తోపుడు బళ్లు వర్తక సంఘం, ఆర్టీసీ ఉద్యోగ సంఘం, సెంట్రల్ జైల్ తోపుడు బళ్లు వర్తక సంఘం, సెప్టిక్ టాంక్స్ అసోసియేషన్, దేవాదాయ శాఖ, మార్కండేయ స్వామి ఆలయం, తెలుగు మహిళలు, శిష్టకర్ణ సేవా సమితి, ఆర్టీసీ ఉద్యోగులు, దేవీచౌక్ వర్తక సంఘం సభ్యులు, మోరంపూడి ఆటో స్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్, సివిల్ సప్లై, ఏపీఎస్‌బిసిఎల్ సభ్యులు, పలుకు డఫ్ అండ్ డమ్, నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం, కోటిలింగాల పేట దేవస్థానం, అమృత గోదావరి టిఎల్ఎఫ్, టౌన్ ప్లానింగ్, మెప్మా, ఆటో నగర్ యూనియన్, టీచర్స్ పెడరేషన్, ఎస్వీ మార్కెట్ జట్టు సభ్యులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, ఎక్సయిజ్ శాఖ అధికారులు, సిబ్బంది, అగ్ని మాపక శాఖ అధికారులు, సిబ్బంది, 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 21, 22, 23, 24, 25, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 38, 39, 40, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్ కమిటీల సభ్యులు, అలాగే కూటమి నాయకులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, కాంట్రాక్టర్లు,ఆయా సచివాలయాల సిబ్బంది తదితరులు వచ్చి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,ఆదిరెడ్డి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

### బండారుపై అభిమానం

## ముంచేత్తిన జనం

**సందడి సందడిగా బండారు ఇంట న్యూ ఇయర్ వేడుకలు**

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**కొత్తపేటఎ విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు, పార్టీ శ్రేణులు, అధికారులతో సందడి సందడి నెలకొంది.జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గ నలుమూలల నుండి వేలాదిక జనం తరలివచ్చారు. తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపేందుకుగాను జనం బారులు తీరారు.అధికారులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తమ అభిమానాన్ని చాటుతూ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అందరూ ఐక్యతగా మెలగాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని అభివృద్ధికర పాలన అందిస్తానని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీను, మిద్దె ఆదినారాయణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, గుబ్బల మూర్తి, సలాది చిన్ని,,వాసంశెట్టి సత్యనారాయణ, టి.సీతారామరాజు కే. శ్రీను, పి. ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

### పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రమే మూల మని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశో ధనా శక్తిని వెలికి తీసేందుకు ఈనెల 4న పి.గన్నవరం మండలం పి గన్నవరం నందు జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్టు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ మేరకు స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్న మైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం వస్తుంద న్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రతిబింబించేలా నిర్వ హించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణం గా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదు వుతున్న విద్యార్థులందరూ ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. భౌతిక, రసాయన, గణిత, ఖగోళ, పర్యావరణ, జీవశాస్త్రం, ఇంజినీరింగ్, కంప్యూటర్ విద్య నిర్వహణ వంటి వాటిపై ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. వివిధ విభాగాలైన టీచర్ ఎగ్జిబిట్స్, విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్స్, విద్యా ర్థుల గ్రూప్ ఎగ్జిబిట్స్ వంటి అంశాలను ఎంపిక చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం బాష, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం ఉపవిద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలపై రిజిస్ట్రేషన్ భారం

### రియల్ రంగంపై మరో పిడుగు.. ఫిబ్రవరి 1 నుంచి నూతన ఛార్జీల అమలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర కానుకగా ప్రజలపై మరో భారం మోపేందుకు రంగం సిద్ధం చేసింది. ఐదేళ్లుగా రియల్ ఎస్టేట్ రంగం కునారిల్లిన సంగతి తెలిసిందే. ఇసుక కొరత నేపథ్యంలో అనుబంధ రంగమైన భవన నిర్మాణ రంగాన్ని ఇసుక కొరత కుదిపేసింది. ఈ పరిస్థితులను చక్కదిద్దుతామంటూ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కేవలం 6 నెలల్లోనే భూముల రిజిస్ట్రేషన్ ధరల పెంపునకు తెరతీసింది. ఈ నేపథ్యంలో 10 నుంచి 15 శాతం వరకు ధరలు పెరగనున్నాయి. ఉదాహరణకు రాజమహేంద్రవరం ఆర్యాపురంలో చదరపు గజం విలువ ప్రస్తుతం రూ.30 వేలు కాగా 15 శాతం పెరగటంతో రూ.34,500కు చేరనుంది. దీంతో సామాన్యులు 100 గజాలు కొనుగోలు చేస్తే అక్షరాలా రూ.4.50 లక్షలు భారం పడుతుంది. నిడదవోలు పట్టణంలోని సత్తిపేటలో ప్రస్తుతం చదరపు గజం ధర రూ.7000 కాగా త్వరలో రూ.8050కి చేరనుంది. ఇక్కడ కూడా 100 చదరపు గజాలు కొనుగోలు చేస్తే అక్షరాలా రూ.లక్ష భారం పడనుంది. సీతానగరం పోలీసు స్టేషన్ ఏరియాలో ప్రస్తుతం చదరపు గజం రూ.3,600 కాగా రాబోయే రోజుల్లో 10 శాతం పెరగడంతో రూ.3,960కి చేరనుంది. కడియం సుబ్బారావుపేటలో చదరపు గజం ఇప్పటి వరకు రూ.4,500 కాగా ఇకపై 15 శాతం పెంపుతో రూ.4,950కి చేరనుంది. ఇప్పటికే ఒక వైపు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, పెరిగిన విద్యుత్ ఛార్జీలతో సతమతం అతున్న ప్రజలపై భూముల మార్కెట్ విలువ అమాంతం పెంచి దోచుకునేందుకు రంగం సిద్ధం చేసింది. 2025 నూతన సంవత్సరం ఆరంభం నుంచే పెంచిన భూముల విలవలను అమలు చేయనుంది. ఈ మేరకు రిజిస్ట్రేషన్, రెవెన్యూ అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేయడంతో వారు ఆ దిశగా చర్యలు చేపట్టారు. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం, పిడింగొయ్యి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధితో పాటు కడియం, బిక్కవోలు, అనపర్తి తదితర ప్రాంతాల్లో భూములు ఇళ్లు ఇతర ఆస్తుల విలువలు అమాంతం పెంచేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే భూముల విలువ ఎక్కువగా ఉందనుకునే ఏరియాల్లో 15 శాతానికి తక్కువ కాకుండా పెంచాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ నెల 20వ తేదీ నాటికి పెరిగిన ధరలను సబ్ రిజిస్ట్రార్ల కార్యాలయాల్లో డేటా ఎంట్రీ చేయనున్నారు. ప్రజల నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉంటే 24వ తేదీ వరకూ స్వీకరించనున్నారు. ఈ సమయంలో భూముల వివులను పెంచితే రియల్ రంగం కోలుకోలేదని వ్యాపారులు భావిస్తున్నారు. ప్రభుత్వం ఆదాయం కోసం మార్కెట్ విలువను పెంచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.



## చిరంజీవి సాత్విక్ రెడ్డిను ఆశీర్వదించిన అనపర్తి ఎమ్మెల్యే

**రామవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పెదపర్తి కళ్యాణ మండపంలో నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి (చిన్నబ్బు) మరియు పులగం అచ్చిరెడ్డి మనవడు పుట్టినరోజు వేడుక సందర్భంగా చిరంజీవి సాత్విక్ రెడ్డిను ఆశీర్వదించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్, రామవరం, కుతుకులూరు గ్రామాల ఎన్డీయే నాయకులు కార్యకర్తలు.




## వాటర్ కూలర్ వితరణ

**భీమడోలు, విశ్వం వాయిస్ న్యూస్:** భారత జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి)భీమడోలు శాటిలైట్ కార్యాలయానికి నూతన సంవత్సర సందర్భంగా ఏజెంట్లు, ఖాతాదారులకు చల్లని మంచినీళ్లు అందించే వాటర్ కూలర్ ను ఆ శాఖ బ్రాంచ్ మేనేజర్ నిమ్మగడ్డ భువన దీప తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి యూనియన్ నాయకులు ఏజెంట్లు ఖాతాదారులు మేనేజర్కు అభినందనలు తెలియ జేశారు. అనంతరం న్యూ ఇయర్ గ్రీటింగ్స్ సెలబ్రేషన్స్, కేక్ కటింగ్ నిర్వహించారు. యూనియన్ నాయకులు గోదావరి జగన్మోహన్ రావు, కమ్మెల సుబ్బారావు, చీమకుర్తి హనుమంతరావు, రమణ బాబు ఏజెంట్లు పాల్గొన్నారు.

4



గురువారం 2/జనవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## రావులపాలెంలో కారు ప్రమాదం





**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక రావులపాలెం గ్రామంలో హైవే జయశ్రీ హాస్పిటల్ సెంటర్లో కారు బైకు యాక్సిడెంట్ రోడ్డు క్రాస్ చేస్తున్న షిఫ్ట్ కారుని ఎఫ్జెడ్ బండితో అతి వేగంగా వచ్చి ప్రమాదానికి లోనయ్యారు. క్షతగాత్రులను హాస్పిటల్కి తరలించారు. శ్రద్ధగాతులు వివరములు తెలియవలసి ఉన్నది.

### శేషాద్రి మరణానికి కారణమైన పోలీసులపై
## కఠినమైన చర్యలు తీసుకోవాలి

**నందిగామ, విశ్వం వాయిస్ న్యూస్:** అనంతపురం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది శేషాద్రి మరణానికి కారణమైన పోలీసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ నంది గామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో నందిగామ కోర్టులో విధులను న్యాయవాదులు బహిష్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు న్యాయవాదులపై దాడులు జరగకుండా ప్రత్యేకమైనటువంటి చట్టాన్ని తేవాలని, పోలీసు వ్యవస్థ ఎప్పుడు కూడా ఫ్రెండ్లీ పోలీసులుగా వ్యవహరించాలని వారు కోరారు.


### తెలుగు ప్రజలకు నూతన సంవత్సరం
## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సుభాష్

**మంత్రి సుభాష్ శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు**




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్కు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలి వచ్చిన వారితో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పట్టణంలో స్థానిక వి ఎస్ ఎం కళాశాల ప్రాంగణం జనసంద్రంలా మారింది.ఒక ప్రక్క అధికారులు, మరోపక్క కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులుతో కళాశాల ప్రాంగణం సందడి పండుగ వాతావరణం నెలకొంది.తమ అభిమాన నాయకులు,రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపేందుకు కూటమి నాయకులు, ప్రజలు, అభిమానులు పోటీ పడ్డారు. ఒక దశలో ప్రజలను నియంత్రించటం కష్టతరమైంది. పోలీసుల సహకారంతో ఈ కార్యక్రమం ఆద్యంతం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రం స్వర్ణాంధ్ర అవుతుందని మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 సంవత్సరం అందరికీ ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని ఆకాంక్షించారు. 2024లో సంవత్సరంలో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మీ మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది అన్నారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేసి, పేదవాడి భవిష్యత్కు భరోసా ఇస్తూ పింఛన్ల మొత్తాన్ని పెంచామన్నారు.ప్రతి ఇంట కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని, ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపామన్నారు.మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం అన్నారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ కృషితో నాంది పలికామన్నారు. 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరికి సహకారంతో చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.


### హెడ్ కానిస్టేబుల్
## రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివి



**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ పదవీ విరమణ తప్పదని, హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ సేవలు ఎనలేనివని ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ ఐ.డి.నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ అరసాల రాజేంద్రప్రసాద్ ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమాన్ని సిఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 31న హెడ్ కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ ఉద్యోగ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రప్రసాద్ అంకిత భావంతో పని చేస్తూ పలువురు మెప్పు పొందారన్నారు. ఉద్యోగులకు ఎన్ని రోజులు పనిచేసిన ఉద్యోగ పదవి విరమణ తప్పదని ఆయన పేర్కొన్నారు. అనంతరం రాజేంద్రప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై పి.రాంబాబు, హెడ్ కానిస్టేబుళ్లు గెద్దం శ్రీనివాసరావు, సప్తగిరి, కానిస్టేబుళ్లు జయ కిషోర్ సింగ్, క్రాంతి కుమార్, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, చిట్టి తల్లి, యూనియన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సారథ్యంలో త్వరలో మంచి రోజులు

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి ఇంటి వద్ద నూతన సంవత్సర సందడి**



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** అనపర్తి నియోజకవర్గ ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి. అనపర్తి మెయిన్ రోడ్ లోని గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో అనపర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల కోలాహలం నడుమ అత్యంత సందడిగా జరిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డిని కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేసేందుకు పోటీ పడ్డారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సందడి మధ్య డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నూతన సంవత్సర కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి మాజీ సీఎం జగన్మోహన్రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పేరుతో అబద్ధపు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్న వాస్తవాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించారన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకం అందరికీ త్వరలోనే మంచి రోజులు రానున్నాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీపీలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్:** మానవ మనుగడకు విజ్ఞాన శాస్త్రమే మూలమని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, పరిశోధనా శక్తిని వెలికి తీసేందుకు ఈనెల 4న పి.గన్నవరం మండలం పి.గన్నవరం నందు జిల్లాస్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం ఈ మేరకు స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నుంచి జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన పోస్టర్ను ఆవిష్కరించారు. విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలకు పరిమితం కాకుండా ఆలోచనలకు పదును పెడితే వినూత్నమైన ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే అవకాశం వస్తుందన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం శాస్త్ర సాంకేతికత, స్వయం ఉపాధి, శాస్త్ర ప్రయోగాల ఉపయోగాలు వంటి ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకశక్తిని ప్రతిబింబించేలా నిర్వహించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణం గా విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. భౌతిక, రసాయన, గణిత, ఖగోళ, పర్యావరణ, జీవశాస్త్రం, ఇంజినీరింగ్, కంప్యూటర్ విద్య నిర్వహణ వంటి వాటిపై ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. వివిధ విభాగాలైన టీచర్ ఎగ్జిబిట్స్, విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్స్, విద్యా ర్థుల గ్రూప్ ఎగ్జిబిట్స్ వంటి అంశాలను ఎంపిక చేసుకోవాలన్నారు విద్యార్థిని, విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి షేక్ సలీం బాష, జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం ఉపవిద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శివరాత్రికి గొల్లవిల్లిలో
## జాతీయ వాలీబాల్ టోర్నీ



**ఉప్పలగుప్తం, విశ్వం వాయిస్ న్యూస్:** గొల్లవిల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణంలో గతంలో నిర్వహించినట్టుగానే శివరాత్రి సందర్భంగా జాతీయస్థాయి డే అండ్ నైట్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు టోర్నీ అధ్యక్షులు మాజీ జడ్పిటిసి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ తెలిపారు. గొల్లవిల్లిలో మంగళవారం జాతీయస్థాయి వాలీబాల్ టోర్నీ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఫిబ్రవరి 26, 27, 28 మార్చి 1 తేదీల్లో నాలుగు రోజులపాటు టోర్నమెంట్ నిర్వహించేందుకు తీర్మానించారు. టోర్నమెంట్కు అరిగెల శ్రీరంగయ్య (ఎఎస్ఆర్) మెమోరియల్ జాతీయస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గా నామకరణం చేశారు. అధ్యక్షునిగా దేశం శెట్టి లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షు లుగా ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, సాంకేతిక సలహాదారునిగా ఉంద్రు సుబ్బారావు (రాజబాబు), ప్రధాన కార్యదర్శిగా అరిగెల నానాజీ కార్యనిర్వాహక కార్యదర్శిగా పీడీ, గొలకోటి ఫణీంద్ర కుమార్, ఉపాధ్యక్షులుగా మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు సంయుక్త కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్ (డాక్టర్ శ్రీను), గుత్తాల సుభాష్ చంద్రరావు (బోసు)లను నియమించారు. అలాగే కమిటీ సభ్యులుగా నల్లా వెంకటేశ్వరరావు (బాబండి), చీకట్ల ఏసుబాబు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, సలాది సత్తిబాబు, ఆకేటి శ్రీనివాస్, అడబాల సత్యనారాయణ ఆకుల బుజ్జి, మారిశెట్టి నాని, చిక్కం ఉమేష్, గుర్రాల దుర్గారావు, కడలి శ్రీనివాసరావు, గొలకోటి శ్రీనివాసరావు లను నియమించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ఇళ్ల వద్ద వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు సందడి చేశారు. న్యూ ఇయర్ కావడంతో జిల్లాలో ఆలయాలు కిటకిటలాడాయి. నూతన సంవత్సరం సందర్భంగా పూలు, పళ్ల దుకాణాలు, స్వీట్ షాపులు రద్దీగా మారాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం నాయకుల ఇల్లు సందడిగా మారాయి. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి శుభాకాంక్షలు తెలిపేందుకు అభిమానులు, అధికారులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్ర అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు ప్రజలు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025 లో అందరికి ఆరోగ్యమైన జీవితం, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. 2024లో సంవత్సరంలో ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోంది అన్నారు. కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివద్ధి, సుపరిపాలను ఆవిష్కృతం చేసిందన్నారు. ప్రతీ ఇంటా కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామన్నారు. ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్న కు చేదోడుగా నిలిచామన్నారు. రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తున్నాం అన్నారు. కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి కృషి చేస్తున్నామని వివరించారు 'స్వర్ణాంధ్ర-2047' విజన్ లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. టిడిపి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ ఇంటికి అభిమానులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పోటెత్తారు. పుష్ప గుచ్ఛాలు బొకేలతో, శాలు వాలతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ ప్రజలంతా కొత్త సంవత్సరం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం సామాన్యులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సూపర్ సెక్స్ ఆచరణలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, ఆ పార్టీ నాయకులు ఎల్లమెల్లి సతీష్ కుమారి, రవికుమార్, వాసంశెట్టి శ్యామ్, పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు అభిమానులు వైయస్సార్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కపిలేశ్వరపురం, విశ్వం వాయిస్ న్యూస్:** కపిలేశ్వరపురం మండల గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, జెడ్పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ (అబ్బు)కు ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావుకు పలుపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులకు, ప్రజాప్రతిని ధులకు, ప్రముఖ నాయకులకు, ఆయా పార్టీల శ్రేణులు, అభిమానులు పలువురు హాజరై స్వీట్లు పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. వారి నివాసాల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద న్యూ ఇయర్ కేకును కట్ చేసి కేకులు, స్వీట్లను అందజేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.



## హైందవ దేవాలయాలకు స్వయంప్రతిపత్తిని కల్పించాలి

### బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** హైందవ దేవాలయాలు, సనాతన ధర్మం పరిరక్షణ కోసం ఈ నెల 5 న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం సభకు హిందువులు తరలి రావాలని బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ చిన్నింపేట లో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లపు సూర్యనారాయణ పాల్గొని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తిని కల్పించి,హిందూ ధార్మిక సంస్థలకు అప్పగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిపురం నీటి సంఘం డైరెక్టర్ దాడి అప్పాజీ, మళ్ళ రాణి, యల్లపు వరలక్ష్మి, అజయ్,కుమారి పాల్గొన్నారు.



### జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

## బాధిత కుటుంబానికి 5000 వితరణ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని పైడిగూడెం గ్రామానికి చెందిన కందుకూరి వరమ్మ అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందింది. కుటుంబ ఆర్థిక సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో స్థానికుల సలహా మేరకు బుధవారం మృతురాలి తనయుడు వెంకన్నకు జే. కే ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్ రాజు, జెకెసి ట్రస్ట్ సభ్యులు ఎస్.కె రసూల్, ఎస్ కే రియాజ్, ఎస్కే షాజహాన్, నటరాజ్, రాచూరి చంద్రశేఖర్, వైహిదుల్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
గురువారం 2/జనవరి/2025
www.viswamvoice.com






### హైందవ శంఖారావం

# కరపత్రాలు పంపిణీ

### హిందువులంతా కలిసి ఉందాం హిందూ మతాన్ని కాపాడుకుందాం



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి, మండలం ఈ నెల 5న విజయవాడలో నిర్వహించ నున్న హైంద వ శంఖారావం భారీ బహిరంగ సభకు హిందువులంతా తరలి రావాలని మండలంలో బైకులు పై ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వి హెచ్ పి ఆధ్వర్యంలో బుధవారం జడ్డంగి ఎస్సీ ఎస్టీ హక్కుల వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కొంగర బాబ్జి దొర ఇంటి నుండి రాజవొమ్మంగి వరకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమా నికి వెళ్లే హిందూభక్తులు ముందుగారూ 500 చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలన్నారు. జడంగి కి చెంది కాళ్లకూరి రాంబాబు కాంటాక్ట్ నెంబర్ 949 00 86813, రాజవొమ్మంగి కి చెంది బి వి ఎస్ఎన్‌గుప్తా నెంబర్ 944 138 5848కు సంప్రదించాల న్నారు. ఈ కార్యక్రమంలో సమరసిత ఫౌండేషన్ సభ్యులు సలుమూర్తి విశ్వనాథ్ రెడ్డి, కాళ్లకూరి రాంబాబు, వి హెచ్ పి నుండి బి వి ఎస్ ఎన్ గుప్తా, పాల్ బాబు, వనవాసి కళ్యాణ్ నుండి అర్చక స్వాములు పూ సం మల్లు దొర, కోసూరు సుబ్రహ్మణ్యం, కాకర అర్జున్, ఈ మని నరసింహ మూర్తి, కోసూరు పండబ్బాయి, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ చిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో లొదొడ్డి, చికిలింత, కొమరాపురం, దుర్గానగర్, జడ్డంగి, దూసరపము, రాజవొమ్మంగి గ్రామాలకు చెందిన భక్తులు ర్యాలీగా వచ్చి కరపత్రాలు అందచేశారు.

## సిఐటియు నాయకుడి అరెస్టు నిరసిస్తూ రాస్తారోకో


**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీ అర్ధాంతరంగా మూసివేసి 409 మంది రోడ్డున పడ్డ కార్మికుల తరఫున 47 రోజులుగా పోరాటం చేస్తున్న సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ సబ్ సెంటర్లో కార్మికులు బుధవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేష బాబ్జి మాట్లాడుతూ జీడిపిక్కల ఫ్యాక్టరీని మూసివేయడంతో రోడ్డును పడ్డ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్వహిస్తున్న ఆందోళనలకు రొంగల ఈశ్వరరావు నాయకత్వం వహిస్తున్నారనే అక్రమ కేసు పెట్టి మంగళవారం ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో ఉంచారని ఆరోపించారు. యాజమాన్యం ప్రజాప్రతినిధులు ఒత్తిడి మేరకు కేసు నమోదు చేశారని, నాయకుడు పై కేసు పెడితే కార్మికులు ఉద్యమాన్ని నిలిపివేస్తారని కుటిల ప్రయత్నాలు సాగవు అన్నారు. సిఐటియు నాయకులు అక్రమ కేసులకు భయపడేది లేదని ఆయన హెచ్చరించారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2 న జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి సమస్య పరిష్కారం కాకపోతే ఈ



నెల ఐదున చలో కలెక్టరేట్ నిర్వహిస్తామన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్కు చేరుకొని నిరసన చేపట్టి అనంతరం పోలీస్ సిబ్బందితో అక్రమతి కేసు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగుల ఈశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, ఎస్ కే పద్మ, నెక్కిళ్ళ శ్రీను, కొల్లి సతీష్ కుమార్, నిట్ల శ్రీను జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మిక నాయకులు ఏ వీరబాబు చక్రధర్ గోవిందు, ధర్మాజీ, లోవరాజు, అన్నపూర్ణ, భాగ్యలక్ష్మి, జయలక్ష్మి, వరలక్ష్మి, సత్య, చంటి కార్మికులు ఉన్నారు.

## మన్యంలో కమ్మేసిన మంచు దుప్పటి

### వణుకుతున్న ప్రజలు



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలం ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి మండలం గ్రామాలలో మంచు దుప్పటి కమ్మేసింది, బుధవారం ఉదయం దట్టమైన మంచు అలుముకుంది, ఉదయం 8 గంటలు అవుతున్న మంచి తగ్గుముఖం పట్టలేదు, మన రాజవొమ్మంగి మండలంలో నెల్లిమెట్ల మొల్లిమెట్ల లబ్బర్తి లాగరాయి కింద్ర, కిరాబు, దూ వట్టిగెడ్డ, ఎర్రంపాడు గింజర్తి, సింగంపల్లి, గ్రామాలలో తెల్లవారు జాము నుండి ఉదయం 9 గంటల వరకు మంచు కమ్ముక పోవడంతో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణం సాగించారు,



## కాపుగొంపల్లి చర్చిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - పాస్టర్ ఏసుదాసు అధ్వర్యంలో

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని కాపు గొంపల్లి క్రీస్తు చర్చి నందు వ్యవస్థాపకులు, పాస్టర్ ఏసుదాసు అధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుని మందిరంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పాస్టర్ ఏసుదాసు మాట్లాడుతూ చర్చిల్లోనూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారని తెలిపారు.ప్రపంచాన్ని గడగడ లాడిస్తున్న మహమ్మారి నుండి,



ప్రమాదాల నుండి, అనేక వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు యేసు అనే రక్షకుడు ఉన్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా చర్చిలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులకు పాస్టర్ ఏసుదాసు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ రజిని, బ్రదర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులపై దాడులు సరికాదు

### 'ఐలు' ఖండన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, న్యాయవాది జల్లా సుదర్శన్ రెడ్డిపై అనంతపురం జిల్లా లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి దురుసు ప్రవర్తనను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఐలు కాకినాడ జిల్లా కార్యదర్శి ఆకాశపు మల్లేశ్వరరావు బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. సుదర్శన్ రెడ్డిని చట్ట విరుద్ధంగా నిర్బంధించటం, ఆయన చొక్కా కాలర్ పట్టుకుని పోలీసులు దౌర్జన్యపూరితంగా అదుపులోకి తీసుకోవటం వంటి చర్యలను న్యాయవాద వృత్తిపై పోలీసుల దాడిగా ఐలు భావిస్తున్నదని తెలిపారు. అనంత పురం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు తమ పరిధిని దాటి సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని న్యాయవాది వి.వి.శేషాద్రి వివరణను పట్టించుకోకుండా దురుసుగా ప్రవర్తించిన కారణంగా సదరు న్యాయవాది వత్తిడికి లోనై గుండె పోటుకు గురై చనిపోవటం తీవ్ర విచారకరం అన్నారు. వివిధ ఉన్నత న్యాయ స్థానాలు, దేశ అత్యున్నత న్యాయస్థానం పోలీ సులకు పలుమార్లు దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, వారి పద్ధతు లను మార్చుకోకుండా, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరా స్తూ ఉన్నారు. ప్రభుత్వ పెద్దలు చెప్తున్నప్పటికి, పోలీసుల వైఖరి మార్చుకోక పోవటం, వారి అహంభావాన్ని సూచిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణకు ఓ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని ఐలు డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో న్యాయవాదులపై పోలీసులు చేస్తున్న దౌర్జన్యాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, హెూం మంత్రి, రాష్ట్ర డి.జి.పి. తగు విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో న్యాయవాదులు తమ వృత్తిని కొనసాగించడానికి అవసరమైన శాంతియుతమైన పరిస్థితులను కల్పించాలని ఐలు, ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ కోరుతోందనీ ఐలు కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకాశపు మల్లేశ్వరరావు ఆ ప్రకటనలో కోరారు.

## ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, స్థానిక షిరిడి నగర్ లో నూతన సంవత్సర వేడుకలను భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి వెంకట్రావు స్వగృహంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మిడి మాట్లాడుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు చెప్పి కొత్త సంవత్సరానికి శుభాకాంక్షలు తెలిపి, కొత్త సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అనంతరం ఆయనను కలిసేందుకు వచ్చిన కార్యకర్తలకు,అభిమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల అధ్యక్షులు నీలి సురేష్,ప్రత్తిపాడు మండల అధ్యక్షులు ఊటా వీరబాబు, రౌతులపూడి మండలం అధ్యక్షులు బండారు శ్రీను,కూరాకుల రాజా,గరికి నాగు నియోజవర్గం నాలుగు మండలాల నుంచి భారీగా బిజెపి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలివచ్చి ఉమ్మిడి వెంకట్రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

### యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో

# జనవరి ఫస్ట్ వేడుకలు

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలం యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో జనవరి ఫస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.బీసీ కాలనీ లోఉన్న ప్రార్థన మందిరంలో పాస్టర్ దొమ్మేటి ఇమా



నుయేలు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 2025సంవత్సరం దేవుడు మీ కిచ్చాడు కాబట్టి క్రీస్తు క్రియలో రూపంగా మానవులను



ప్రేమించాలని డి.ప్రిన్స్,శృతి లు బోధించారు. 2024అంతా నడిపించే దేవుడు గా యేసు క్రిస్తు వున్నాడని శృతి బోధిం చింది.పేదలకు పాస్టర్ ఇమేనియేలు,జి ప్రసాద్ దుస్తులు పంపిణి చేశారు.అనంతరం భక్తులు విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమం లో గోపాలకృష్ణ,కనిగిరి రాజుబాబు,వజ్రపు సౌందర్య,సంఘ సభ్యులు వున్నారు.

## ఎటపాక తహశీల్దార్ కార్యాలయానికి ఇన్వెర్టర్ వితరణ

### - డాక్టర్ జమాల్ ఖాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపిన తహశీల్దార్ సుబ్బారావు




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.20 వేలు విలువ గల విద్యుత్ ఇన్వర్టర్ ను బుధవారం తహశీల్దార్ కారం సుబ్బారావుకు అందజేశారు. తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తరచూ విద్యుత్ అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో తహశీల్దార్ అభ్యర్థన మేరకు ప్రజా సౌకర్యార్థం ప్రజలకు సేవలు అందించడం కోసం విద్యుత్ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఇన్వర్టర్‌ను జెకెసిటి ట్రస్ట్ ద్వారా అందించటం జరిగిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్వర్టర్ అందించిన డాక్టర్ జమాల్ ఖాన్‌కు తహశీల్దార్ కారం సుబ్బారావు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో దేవయ్య, సర్వేయర్ జగన్నాధరావు, జెకెసిటి ట్రస్ట్ సభ్యులు జావేద్, రాచూరి చంద్రశేఖర్, రసూల్, నటరాజ్, బాబు, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

## 50 వసంతాలు పూర్తి చేసుకొని పతాకావిష్కరణ

### - యు.టి.ఎఫ్ కూనవరం

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతా రామరాజు జిల్లా, కూనవరం మండల కేంద్రములో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో యు.టి.ఎఫ్.మండల గౌరవ సహాధ్యక్షులు టి.సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.తదనంతరం యు.టి.ఎఫ్.డైరీ, మరియు క్యాలెండర్ - 2025, స్టికర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యు.టి.ఎఫ్.మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ 1974 వ సంవత్సరంలో ఒక చారిత్రక అవసరంగా, ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత చెన్ను పాటి లక్ష్మయ్య ఆశయ సాధనే లక్ష్యంగా ఏర్పాడిన యు.టి.ఎఫ్. విద్యారంగ వికాసం, ఉపాధ్యాయ



సంక్షేమం, తద్వారా సమాజాభివృద్ధికై కృషి చేస్తుందని, అవిశ్రాంత పోరాటాలు, ఆర్థిక క్రమశిక్షణ, రాజీలేని అవినీతి వ్యతిరేక పోరాటాలు, స్వతంత్ర కార్యాచరణ, సమర్థ నాయకత్వం, కార్యకర్తల త్యాగ బుద్ధి వంటి విభిన్న లక్షణాలు కలిగి ఉండడమే గాక ఐక్య ఉద్యమాలకు కీలక పాత్ర పోషిస్తూ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు, సామాజిక అవసరాలకు అనుగుణంగా పని చేయడం వలన అనేక మంది ఆదరాభిమానాలతో ఈ పురోభివృద్ధి సాధ్యమైందని, నేడు ఉపాధ్యాయులకు మెరుగైన ఆర్థిక, పరిస్థితి, సౌకర్యాలు సాధనలో ప్రధాన భూమిక పోషించిందని తెలిపారు.

## మేడాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సంగిరెడ్డీ బృందం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపకులు,ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ఏజెన్సీ టైగర్ స్వర్గీయ ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి ,మేడా మహా మిత్రమండలిల గౌరవ సలహా దారు మేడా శ్రీనివాస్ ని ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి ప్రజా సంబంధాల అధికారి సంగిరెడ్డి వెంకట రమణ అలియాస్ రెడ్డి రమణ, బుధవారం రాత్రి రాజ మహేంద్రవరం ఆర్యాపురంలోని ఆర్. పి. సి.భవనం లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.సంగిరెడ్డి మేడాకు దుస్సాలువా కప్పి పూల బొక్కెను అందజేశారు. ముత్యాల ముత్యాల రాయుడు మిత్రమండలి మరియు మేడా మహా మిత్రమండలిల వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది సుంకర వెంకట భాస్కర రంగారావు,ముత్యాల వీరబాబు,అల్లం సూర్య కిరణ్ కుమార్,వడ్డాది వీరబాబులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## " గేమ్ చేంజర్" ఈవెంట్ పనులకు శ్రీకారం



**కడియం, విశ్వం వాయిస్ న్యూస్:** సుప్రసిద్ధ తమిళ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో రూపుదిద్దుకున్న "గేమ్ చేంజర్" సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ రాజమహేంద్రవరం సమీపాన కడియం మండలం వేమగిరి నందు జాతీయ రహదారిని ఆనుకుని వున్న ప్రైవేట్ మైదానం లో జరగనుంది. ఈనెల4న ఈ వేడుక నిర్వహించడానికి పనులకు బుధవారం మెగా అభిమానులు శ్రీకారం చుట్టారు. ఈగేమ్ చేంజర్ సినిమా తూర్పుగోదావరి పరిసర ప్రాంతాల్లో అధికంగా తీశారు. అంతేగాక గ్రామీణ ప్రాంతంలో ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి చిత్ర యూనిట్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఈ ఈవెంట్ కు హీరో రామ్ చరణ్, దర్శకుడు శంకర్ తో పాటు మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటీ సీఎం పవన్, చిత్ర యూనిట్, సినీ, రాజకీయ ప్రముఖులు, మెగా ఫ్యామిలీ విచ్చేయనున్నట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పలువురు మెగాభిమాలు పాల్గొన్నారు.



### ఖర్సవా గోలీ కాండ్ నిరసన దినంగా
# జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి నివాళి


- ఆదివాసి జేఏసీ నాయకులు.

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:**
ఖర్సవా గోలీ కాండ్ నిరసన దినంగా జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ తెల్లంశేఖర్ పాల్గొని శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,దేవీపట్నం మండలం,ఇందుకూరు రెవిన్యూ గ్రామంలో ఖర్సవా గోలీ కాండ్ నిరసన దినముగా జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించమన్నారు. జైపాల్ సింగ్ ముండా ఆధ్వర్యం లో ప్రత్యేక రాష్ట్రం సాధన కోసం ఉద్యమించిన వేలాది ఆదివాసీల ప్రాణాలు హరించి రక్తం పులుముకున్న 1948 సంవత్సరంలో జనవరి ఒకటో తేదీన జరిగిన మరణ కాండకు చీకటి రోజు కు నేటికి 77 సంవత్సరాలు అవుతుందన్నారు. నాటి కన్నీటి సాక్ష్యం నేటి జార?ండ్



నాటి త్యాగ ఫలితం అన్నారు. ఆదివాసి పోరాట యోధులు జైపాల్ సింగ్ ముండా పోరాట ఫలితంగా భారత రాజ్యాంగంలో ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఐదవ షెడ్యూల్ ఆరో షెడ్యూల్ ఏర్పాటుకు ఎనలేని కృషి చేశారన్నారు.ఈ సందర్భంగా జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా మన్నారు. ఆదివాసి పోరాట యోధుడు జైపాల్ సింగ్ ముండా జయంతి జనవరి 3 సందర్భంగా గ్రామ గ్రామాన జైపాల్ సింగ్ ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం,మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ కారం రామన్న దొర,ఆదివాసి జేఏసీ దేవీపట్నం మండల కార్యదర్శి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వర రావు,పొడి యం వీరాంజనేయులు దొర, కత్రం వెంకటరమణ, మన్నే పల్లి నాగు, ఈరేటి మణి, పచ్చుకూరి త్రిమూర్తులు, సింబోతుల దుర్గా ప్రసాద్, బండారు వీరబాబు, బండారు రమ్య, బండారు శైలజ తదితరులు పాల్గొన్నరన్నారు.

# జక్కంపూడి ఇంట ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**భారీగా తరలివచ్చిన అభిమానులు,నాయకులు కార్యకర్తలు**
**జగన్ పాలనలో ప్రతిరోజూ ఓ పండగలా సాగింది**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాష్ట్రంలో జగనన్న ఐదేళ్ల పాలనలో ప్రతిరోజూ ఒక పండగలా గడిచిందని, ప్రస్తుతం కూటమి పాలనలో ప్రజలను ఇబ్బందులు వెంటాడు తున్నాయని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి అన్నారు.రాజమహేంద్రవరం ప్రకాశంనగర్ లోని ఆయన నివాసంలో న్యూఇయర్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజక వర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ రూడా చైర్మన్ మేడపాటి షర్మిలరెడ్డి, వైసీపీ నాయకులు మేడా గురు దత్త ప్రసాద్ రాజమహేంద్రవరం, రూరల్,రాజానగరం నియోజకవర్గాల నుంచి వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజాకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని లక్ష్మీనరసింహ స్వామిని వేడుకున్నారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రతినెలా పేదలకోసం అందించే సంక్షేమ కార్యక్రమంతో వార్షిక కేలండర్ ప్రకటించి, అమలు చేసిన ఘనత వైసిపి హయాంలో జరిగిం దన్నారు. వైసిపి పాలనలో,జగన్మో హన రెడ్డి సారధ్యంలో పేదల పక్షాన నిలిచామని ఆయన గుర్తు చేశారు. అయితే అనేక వాగ్దానాలు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చి, ప్రజలను మరోసారి మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడునెలల గడిచినా ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. పైగా ఇసుక రేట్లు ఆకాశాన్ని అంటాయని,



విద్యుత్ రేట్లు పెంచేశారని,పేద వాడి నడ్డి విరిచేలా చంద్రబాబు పాలన సాగుతోందని జక్కంపూడి రాజా వ్యాఖ్యానించారు. కనీసం ఈ కొత్త సంవత్సరం లోనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన కోరారు.లేదంటే ప్రజలే తిరుగుబాటు చేసి కూటమి ప్రభుత్వాన్ని గద్దె దించే రోజులు వస్తాయని అయన అన్నారు.చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు.

2024లో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఒక అవకాశం ఇచ్చారని దాన్ని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- క్యాలెండర్ ఆవిష్కరించిన బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే హారిక





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
జయహో రథసారధి హైటెక్ డ్రైవర్స్,రాజమండ్రి లోకల్ డ్రైవర్స్ ,మదర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బి. మురళీధర్ రావు (లక్కీ మురళి) హైటెక్ బస్ ట్రావెల్స్ ఏజెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సంయుక్త, ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాజమండ్రి గోకవరం బస్ స్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టైగర్ రాంబాబును శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కే హారిక మాట్లాడుతూ డ్రైవర్లకు ప్రధాని మోడీ అనే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. జయహో రథసారధి హైటెక్ డ్రైవర్స్ రాజమండ్రి లోకల్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇదే మాదిరిగా సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. నూతన సంవత్సరంలో డ్రైవర్లకు మరింత మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కే. హారిక,క్రైమ్ సీఐ రాంబాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు దేవి, శ్రీను,సతీష్ రాజు, కోలా గణేష్, కోలా వెంకటేష్,రామ్మోహన్, నవీన్, ప్రసాద్,బాబురావు, గౌతమి శ్రీను, లక్కీ వంశీ, ఆరంజ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణాంధ్రలో
# నూతన సంవత్సర వేడుకలు

**వృద్ధులకు చీరలు, కాస్మోటిక్స్ పంపిణీ**
**వృద్ధులను రోడ్డున వదిలేయకుండా స్వర్ణాంధ్రకు అప్పగించాలని వినతి**
**వృద్ధాశ్రమానికి అందరూ సహకరించాలని రాంబాబు విజ్ఞప్తి**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్ధుల చేత కేక్ కట్ చేయించి పండ్లు,చీరలు ,కాస్మెటిక్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు రాంబాబు మాట్లాడుతూ 27 సంవత్సరాలుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ వృద్ధుల సంరక్షణ కోసం కృషి చేస్తుందని అన్నారు.చిన్న చిన్న కుటుంబ తగాదాల వల్ల ఇల్లు వదిలి వచ్చేసిన అనేకమంది వృద్ధులను స్వర్ణాంధ్ర చేరదీసి ఆదరిస్తుందని కొద్ది మందిని వారి కుటుంబాలకు చేర్చిందని తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులందరికీ నూతన దుస్తులను, కాస్మోటిక్స్ బహుకరించారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ అనూప్ కుమార్ జైన్ బాలాజీ, ప్రసాద్, హరికృష్ణ, మీరా కుమారి, ధనలక్ష్మి హరిప్రసాద్, కొండలరావు అలివేలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ మండల అధ్యక్షురాలిగా రాపాక వెంకటలక్ష్మి ఏకగ్రీవ ఎన్నిక

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
బిజెపి జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి మాలతీ రాణి ఆదేశాలతో రాజమహేంద్రవరం క్వారి మార్కెట్ సెంటర్ జిల్లా పార్టీ కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గం కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి అధ్యక్షతన సీతానగరం మండల బిజెపి అధ్యక్షురాలుగా రాపాక వెంకటలక్ష్మి ని ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని అన్నారు. మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయని ప్రతి గ్రామంలో బిజెపి గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.



తద్వారా కేంద్రం ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి సులభంగా అందుతాయని అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండల ప్రజలకు నాయకులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల పదవికి సహకరించిన వీరన్న చౌదరి,ఏ పి ఆర్ చౌదరి, మట్టాడి వెంకటరమణ, సాంబేలపు బాలయోగి, దాసరి సుబ్బారావు,మద్దాల కొండలరావు, పెరుగు శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు గూడపాటి జయరాం, పాలడుగుల శ్రీ విజయ, మంజు నకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నానని అన్నారు. మండలంలో మహిళలకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బిజెపి పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు మండలంలో అధికారులు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపడుతున్నారని తెలియ జేశారు. బిజెపి పార్టీ ప్రజా సమస్యలపై స్పందించేందుకు మండలలో 80969 33929 గల ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చునని అన్నారు.

### బొడ్డుకు ప్రజాప్రతినిధులు అధికారుల
# అభినందన వెల్లువ

**- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరం రుడా చైర్మన్ తెదేపా రాజా నగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో బూరుగుపూడి గేటు వద్దఉన్న తెదేపా కార్యాలయంలో అఖిలపక్ష నాయకులు వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం పలువురు ఎన్డీఏ నాయకులు వివిధ శాఖల అధికారులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బొడ్డు వెంకటరమణ చౌదరికి పుష్పగుచ్ఛాలు పెన్నులు పుస్తకాలు అందజేసి ఘనంగా సత్కరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొడ్డు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకువెళుతుందని, నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయానికి విచ్చేసిన ఎన్డీఏ నాయకులకు, అధికారులకు, అభిమానులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఆంధ్రానగర్ ప్రార్థన మందిరంలో
# నూతన సంవత్సర ఆరాధన, వేడుకలు

- కేకు కట్ చేసి, సండేస్కూల్ విద్యార్థులకు పెంకె దంపతులచే బహుమతులు ప్రధానం
- వృద్ధులకు చీరలు పంపిణి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక 14వవార్డ్ ఆంధ్రానగర్ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సర ఆరాధన వేడుకలు కమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులు ఆలయ సంఘ కాపరి రేవ.మల్లిపూడి లివింగ్ స్టన్,సహోదరుడు చంద్ర మళ్ళ రాజు మాస్టర్, సంఘ పెద్దలు ఈతకోటి భాపన సుధారాణి, పెంకే సురేష్ కుమార్,జొన్నాడ విల్సన్, కుడెల్లి రత్నకిషోర్, ఉయ్యూరు షాలెం ప్రదీప్ కుమార్,ఈతలపాక మధన్ కుమార్ తదితర పెద్దలు పాల్గొన్నారు.ఆరాధన అనంతరం అధితుల చేతుల మీదుగా నూతన సంవత్సర కేకును కట్ చేసి, వృద్ధ మహిళలకు చీరలు పంపిణి చేశారు.
సండే స్కూల్ విద్యార్థులకు పెంకే సురేష్ కుమార్,



దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పెంకె సురేష్ సుధారాణి దంపతులు మాట్లాడుతూ పిల్లలు భవిష్యత్తులో మంచి మంచి పదవులకి వచ్చేలా భాగా చదువుకోవాలని, సోదరీ సోదరీ మను షూలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా ఈ సంవత్సరం అంతా గడపాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కొప్పుల బ్రదర్స్, తమ్మినేని ప్రకాష్, కుందేటి భరత్ కుమార్, శాంతారామ్, మహిళా కమిటీ, యూత్ సభ్యులు, సండే స్కూల్ టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేవాంగ సంఘీయుల ఆత్మీయ సమావేశం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 5 గంటలకు "దేవాంగ ఆత్మీయ సమావేశం "శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం నందు నగర అధ్యక్షులు రొబ్బి విజయశేఖర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రొబ్బి విజయశేఖర్ మాట్లాడుతూ దేవాంగులు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ దేవాంగులు తమ తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. దేవాంగులు ఐకమత్యంగా ఉండాలని కోరారు. ఈ సంవత్సరమంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉమారామలింగేశ్వర స్వామి కళ్యాణమండపం అధ్యక్షులు



గంపాసోమ లింగేశ్వరరావు(బాబు), ద్వారా పార్వతీసందరి, కేకే సంజీవరావు,చింతా చలపతి, కొమ్మన వెంకటేశ్వర రావు, బీరా శ్యామలరావు, పుచ్చల రామ కృష్ణ, బళ్ళా శ్రీనివాసరావు, గంపా గిరిబాబు, బత్తుల రాజేశ్వర రావు, అల్లక సాంబ, నల్లా రామారావు, ముప్పన శ్రీనివాస్, పూర్ణిమ ప్రసాద్, చప్పటి జయలక్ష్మి, పిచ్చిక అనిల్,మావూరి బాబూ రావు, బళ్ళా సత్తిబాబు, అల్లంకి మణికంఠ, దేవాంగ సంఘీ ుయులు హాజరయ్యారు.

# రబీ సాగుపై కలెక్టర్ సమీక్ష

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:**
స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రస్తుత రబీ సీజన్ పంటల సాగు విస్తీర్ణం, కార్యాచరణ ప్రణాళికపై క్షేత్ర స్థాయి అధికారులతో అంశాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వ్యవసాయ విధానంలో మార్పులు, పంట మార్పు, ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణం పెంచడం, అంతర పంటల సాగు చేపట్టడం ద్వారా మరింత సమర్థవంతంగా వ్యవసాయ దిగుబడులు సాధించడంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. జిల్లాలో వ్యవసాయ విధానంలో మరింత సమర్ధ వంతంగా అమలు చేసేందుకు విజన్ డాక్యుమెంటరీ రూపొందించినట్టు తెలిపారు. వాటిని ఆచరణ సాధ్యం చెయ్యడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వ్యవసాయంలో మెరుగైన ఫలితాలు సాధించడం కోసం సైద్ధాంతిక విధానంలో కాకుండా, ఆచరణాత్మక



విధానంలో ఉండాలన్నారు. ఫసల్ బీమా యోజన పథకం అమలులో తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రబీ సీజన్‌లో మరింత సమర్థవంతంగా పనితీరు చూపడం ద్వారా రైతులకి మేలు కలుగచేసే విధానంపై అధ్యయనం చేసి ఆ మేరకు క్షేత్ర స్థాయిలో ఫలితాలను సాధించాలని గతంలో కోరడం, ఆ మేరకు విజన్ డాక్యుమెంటరీ సిద్ధం చేసుకున్నట్టు తెలిపారు. రానున్న వ్యవసాయ శాఖ సమీక్షలో ఆరు అంశాల ప్రగతి వివరాలపై సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, వ్యవసాయ సహాయ సంచాలకుడు బికె.మల్లికార్జున రావు, పాల్గొన్నారు.

# బిక్కవోలు కొత్తపేటలో "నూతన సంవత్సర వేడుకలలో" కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** బిక్కవోలు మండలం బిక్కవోలు కొత్తపేట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన "నూతన సంవత్సరం వేడుకలు" సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు గ్రామ NDA నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెవెన్యూ అర్జీల నూరుశాతం పరిష్కారానికి కృషి : కలెక్టర్



**తెనాలిరూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని బుర్రిపాలెంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి హాజరై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించే క్రమంలో డిసెంబర్ 7న ప్రారంభించిన రెవెన్యూ సదస్సులు 2025 జనవరి 8 వరకు కొనసాగుతాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 222 రెవెన్యూ గ్రామాల్లో 116 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తవగా ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 3454 అర్జీలు వచ్చాయని తెలిపారు. ప్రతి సదస్సుకు సుమారు 100 నుండి 150 అర్జీలు వస్తున్నాయని, వీటిని నూరుశాతం పరిష్కరించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనా సింహా, ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాథ్, తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# రౌతు నివాసంలో నూతన సంవత్సర సందడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు నివాసంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు రౌతు యువ సేన ఆధ్వర్యాన ఘనంగా జరిగాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఛాంబర్ పాలక వర్గ సభ్యులు, అల్యూమినియం అసోసియేషన్ సభ్యులు, నాయీబ్రాహ్మణ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, విజిటబుల్ మార్కెట్ సభ్యులు, బొల్లినేని హాస్పిటల్ డైరెక్టర్ తదితరులు విచ్చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి పారు. తొలుత వేద పండితులు వేదాశీర్వచనాలు అందచేసారు. వైసీపీ రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జి డా గూడూరి శ్రీనివాస్, ఛాంబర్ పూర్వాధ్యక్షులు అశోక్ కుమార్ జైన్, నందెపు శ్రీను, బూర్లగడ్డ వెంకట సుబ్బారాయుడు, చందాసత్రం మాజీ చైర్మన్ వాకచర్ల కృష్ణ, మజ్జి అప్పారావు, మజ్జి నూకరత్నం, పెదిరెడ్ల శ్రీనివాస్, నీలం గణపతి, బిఎస్ఎన్ఎల్ సాయి బాబా, వంటెద్దు సూరిబాబు, కనకాల రాజా, కాపుసంఘ నాయకుడు గుదే రఘు నరేష్,పిల్లి నిర్మల, బళ్ల శ్రీనివాస్, మింది నాగేంద్ర, అరవ సురేష్ కుమార్, బళ్ల సత్యవతి, గుత్తుల మురళీధర్, ఇసుకపల్లి శ్రీనివాస్, బాపన సుధారాణి, యరకల ఉదయ భాస్కర్, గాడాల శ్రీను, తలుపూరి ప్రసాద్, నందం కుమార్ రాజా, బురిడి త్రిమూర్తులు, ముళ్ల మాధవ్, రొక్కం త్రినాథ్, మార్తి లక్ష్మి, మార్తి నాగేశ్వరరావు, అందనాపల్లి సత్య నారాయణ, కృష్ణవేణి, కొవ్వూరి రవేంద్ర, బెజవాడ రంగా మిత్ర మండలి సభ్యులు తదితరులు విచ్చేసి, శుభాకాంక్షలు తెలియజేసారు.

తనకు నూతన సంవ త్సర శుభాకాంక్షలు తెలియచేసేందుకు వచ్చిన వారికి రౌతు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# హామీలు నిలబెట్టుకునే బుద్ధి కూటమికి కల్గించాలి







- 2025లో ప్రజలందరికీ మంచి జరగాలి
- రెండు ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేయాలి
- తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు
- జగనన్న పాలనకు, కూటమి పాలనకు తేడా ప్రజలు గమనిస్తున్నారు
- వైసిపికి తప్పకుండా మళ్ళీ మంచి రోజులు వస్తాయి
- సిటీ వైసిపి కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలలో మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సంఖ్యాపరంగా కూడా మొత్తం కలిపితే తొమ్మిది వచ్చిన 2025సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆకాంక్షించారు. అయన ఆధ్వర్యంలో రాజమండ్రి సిటీ వై.ఎస్.ఆర్.సి.పి నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఉదయం వి.ఎల్.పురం మార్గాని ఎస్టేట్ సిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సర్వమత ప్రార్థనల అనంతరం కేక్ కటింగ్ చేసారు. దివంగత డా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మార్గాని భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.రెండు ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు. గడిచిన జగనన్న పాలనకు, ఇప్పుడు కూటమి పాలనకు తేడాని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి పాలనలో ప్రజల చేతిలో డబ్బులు ఆడటం లేదని ఆయన అన్నారు.ఎన్నో హామీలు గుప్పించి, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి కి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు భావిస్తున్నారని భరత్ అన్నారు. దివంగత డా.వైఎస్ రాజశేఖర రెడ్డి బాటలో ఆయన తనయుడు జగన్ ప్రజల పట్ల విశ్వాసంగా వ్యవహరించారని ఆయన అన్నారు.మాట నిలబెట్టుకునేదెవరు, మాట విస్మరించేదెవరు అనే విషయం ప్రజలు గమనిస్తున్నారని భరత్ అన్నారు.తప్పకుండా వైసిపికి మళ్ళీ మంచి రోజులు వస్తాయన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ తదితర హామీలు నిలబెట్టుకునేలా బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నామని ఆయన అన్నారు.

# భారీగా అక్రమ మద్యం స్వాధీనం



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:** చండీఘర్‌లో విక్రయించాల్సిన మద్యంను గుంటూరుకు తెచ్చి విక్రయిస్తున్న ముగ్గుర్ని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.2.46 లక్షల విలువైన 120 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసులు తెలిపారు. గుంటూరులోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. రొంపిచర్ల మండలం తుంగపాడుకు చెందిన బోడపాటి బాలకృష్ణ, ముండూరు మస్తాన్‌రావు, అనపర్తి యాకోబు అనే ముగ్గురు వ్యక్తులు చండీఘర్ నుంచి మద్యం తీసుకుని కంటైనర్‌తో గుంటూరు వైపు వస్తుండగా మానస సరోవరం పార్కు వద్ద తనిఖీల్లో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మద్యాన్ని వీరు రొంపిచర్ల మండలం తుంగపాడులో విక్రయిస్తుంటారు. బృందావన్ గార్డెన్స్‌కు చెందిన దుంపా దశరథరామిరెడ్డి అనే మరొకరు గతంలో మిలటరీలో పనిచేశాడు. ఇతను మిలటరీ మద్యం విక్రయిస్తుండగా స్థానిక బిఆర్ స్టేడియం వద్ద రూ.69,410 విలువైన 15 బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు.

కార్యక్రమంలో ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి అరుణ కుమారి, ఎఐఎస్ మారయ్య బాబు, వన్‌టౌన్ సిఐ బి.లత, ఎస్ఐ మొహ్మద్ ఖాసీం షరీఫ్ పాల్గొన్నారు.

# అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

- జగనన్న సారధ్యంలో త్వరలోనే మంచి రోజులు రానున్నాయి
- డాక్టర్ గూడూరి కార్యాలయంలో నూతన సంవత్సర సందడి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్తూ జగనన్న సారధ్యంలో త్వరలోనే మంచి రోజులు రానున్నాయని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి, ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజమండ్రి తిలక్ రోడ్ లోని డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తిలక్ రోడ్ లోని పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య సందడిగా జరిగాయి. పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను కలిశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సందడి మధ్య డాక్టర్ గూడూరి శ్రీనివాస్ నూతన సంవత్సర కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించి మాజీ సీఎం జగనన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. అందరికీ త్వరలోనే మంచి రోజులు రానున్నాయని, జగనన్న సారధ్యంలో ప్రజలందరికీ మంచి జరగనుందని అన్నారు.తిలక్ రోడ్ లోని కార్యాలయంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో పాటు ఆయన సతీమణి వైఎస్ఆర్సిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి న్యాయవాది గూడూరి రాధిక శుభాకాంక్షలు తెలియజేస్తూ శుభాకాంక్షలు అందుకున్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ రాధిక అంతకుముందు స్థానిక దివాన్ చెరువులోని విజయ భారతి చెస్ట్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ హాస్పిటల్లో సందర్శకులను,అభిమానులను, కార్యకర్తలను, పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, జిఎస్ఎల్ వైద్య సంస్థల అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు,మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, ఉభయ రాష్ట్రాల బీసీ జేఏసీ మార్గాని నాగేశ్వరరావు, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీకాకుళపు శివరామ సుబ్రహ్మణ్యం, ప్రముఖ వైద్య నిపుణులు సోమనాథ్ దాష్, జిఎస్ఎల్ అసిస్టెంట్ సూపర్డెంట్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ఎంపీటీసీలు జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీపీలు, పార్టీ వివిధ శ్రేణుల నాయకులు భారీ సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు. కటింగ్ చేసారు. దివంగత డా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా మార్గాని భరత్ రామ్ మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.రెండు ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేయాలని ఆకాంక్షించారు. గడిచిన జగనన్న పాలనకు, ఇప్పుడు కూటమి పాలనకు తేడాని ప్రజలు గమని స్తున్నారని, కూటమి పాలనలో ప్రజల చేతిలో డబ్బులు ఆడటం లేదని ఆయన అన్నారు.ఎన్నో హామీలు గుప్పించి, మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి కి ఎందుకు ఓటు వేశామా అని ప్రజలు భావిస్తున్నారని భరత్ అన్నారు. దివంగత డా.వైఎస్ రాజశేఖర రెడ్డి బాటలో ఆయన తనయుడు జగన్ ప్రజల పట్ల విశ్వాసంగా వ్యవహరించారని ఆయన అన్నారు.మాట నిలబెట్టుకు నేదెవరు, మాట విస్మరించేదెవరు అనే విషయం ప్రజలు గమనిస్తున్నారని భరత్ అన్నారు.తప్పకుండా వైసిపికి మళ్ళీ మంచి రోజులు వస్తాయన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ తదితర హామీలు నిలబెట్టుకునేలా బుద్ధి ప్రసాదించాలని కోరుకుంటున్నా మని ఆయన అన్నారు.

## అమరావతివాసులకు
# టీటీడీ గుడ్ న్యూస్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి పర్వదినం కోసం తిరుమల ముస్తాబవుతోంది. జనవరి 10 నుండి 19వ తేది వరకు శ్రీవారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకునే భాగ్యం లక్షలాది మంది భక్తులకు కలగబోతోంది. ఈ 10 రోజుల పాటు ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్నందున దీనికి అనుగుణంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. ఈ పరిణామాల మధ్య రాజధాని అమరావతి పరిధిలో నిర్మితమైన శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామలరావు సందర్శించారు. రోజువారి వివరాలను ఆలయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో నిర్మితమైన ఆలయం ఇది. 2019లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2022 జూన్ 9వ తేదీన ఈ ఆలయంలో మహా సంప్రోక్షణ కార్యక్రమం పూర్తయింది. అప్పటి గవర్నర్ బిశ్వభూషణ్ హరించందన్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఈ ఆలయం శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. తాజాగా- ఈఓ శ్యామలరావు ఈ ఆలయాన్నని సందర్శించారు. ఆలయానికి సంబంధించి నిలిచిపోయిన అభివృద్ధి పనుల గురించి ఆరా తీశారు. నిర్మాణానికి సంబంధించిన వివరాలు, ఆలయంలో రోజువారి జరుగుతున్న కైంకర్యాలు, దాతల సహకారంతో ఇప్పటికే జరుగుతున్న అన్నదాన కార్యక్రమాలపై అధికారులు పూర్తిస్థాయి నివేదికను ఆయనకు అందజేశారు.

ఇక్కడ పని చేస్తోన్న టీటీడీ సిబ్బందికి అవసరమైన నివాస వసతి సముదాయాలు, అన్నదానానికి అవసరమైన భవనాలు, భక్తులు వేచి ఉండటానికి వీలుగా నిర్మించాల్సిన గదులు, స్వామివారి వాహనాల కోసం వాహన మండపం, గార్డెనింగ్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఈ సందర్భంగా శ్యామలరావు అధికారులను ఆదేశించారు.

ఆలయ నిర్మాణానికి ముందు తయారు చేసిన ప్లాన్ ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఇంజినీరింగ్ విభాగం అధికారులను సూచించారు. జనవరి 1వ తేదీ, వైకుంఠ ఏకాదశి రద్దీ నేపథ్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

## పేపరు మిల్లులో
# కీచక అధికారి అరాచకాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎంతో ఘన చరిత్ర కలిగిన రాజమండ్రి పేపర్ మిల్లులో ఒక ఉన్నతాధికారి అరాచకాలకు, కామ వాంఛకు ఉద్యోగులు బలవుతున్నారని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు ఆరోపించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. గత 3 సంవత్స రాలుగా పేపర్ మిల్లులో జరుగుతున్న అత్యాచా రాలు, అరాచకాలతో ఇందులో పని చేస్తున్న వేలాది మంది ఉద్యోగులు అభద్రతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీలో ఉన్న ఒక ఉన్నత ఉద్యోగి అరాచకాలకు అంతు లేకుండాపోతోందన్నారు. అతడి వల్ల గత రెండేళ్లలో ఒక పర్మినెంట్ కార్మికుడు ఆత్మహత్య చేసుకోగా, మరో ఇద్దరు ఉద్యోగులు 40 ఏళ్ళు నిండకుండానే అర్ధాంతరంగా చనిపోయారంటే అతడి వేధింపులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళా ఉద్యోగులు అతడికి కనపడడానికి భయపడుతున్నారని తెలిపారు. కొద్దికాలం క్రితం ఒక కాంట్రాక్ట్ మహిళా కార్మికురాలికి పర్మినెంట్ జాబ్ ఇస్తానని, ఇల్లు కొనిస్తానని చెప్పి ఆమె ఇంటికి వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని తెలిపారు. బాధితురాలు ఈ విషయాన్ని సంస్థలో సీనియర్ ఆఫీసర్స్‌కు తెలియజేసినా అతడికి భయపడి ఆమెకి ఎలాంటి న్యాయం చేయలేదన్నారు.

దీంతో ఆ మహిళా ఉద్యోగి బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 10న ఫిర్యాదు చేస్తే పలుకుబడి, డబ్బు ఉపయోగించి పోలీసులకు దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని తెలిపారు. ఇలాంటి కామాంధులను కంపెనీలో నుండి తొలగించి అక్కడ పనిచేసే మహిళలకి న్యాయం చేయకుంటే ప్రజలు, పేపరు మిల్లు కార్మికులతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని కొండబాబు హెచ్చరించారు. ఈ సమావేశంలో గారా నూకరత్నం, ఆవాల సునీత, గారా కుమార్, బూసి సత్యనారాయణ, మారు జగదీష్, పెదపూడి లోవరాజు, దుర్గ, కె.సిద్ధు, జి.గోపి పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో
# టీడీపీ రికార్డ్

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:** సభ్యత్వ నమోదులో తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డుల దిశగా దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 26వ తేదీన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది సభ్యత్వం తీసుకున్నారు.

వాస్తవానికి ఈరోజు (31-12-2024)తో సభ్యత్వ నమోదు గడువు ముగిసినప్పటికీ పండుగ వరకు పొడిగించాల్సిందిగా అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కు వినతులు అందాయి. పార్టీ కేడర్ తో పాటు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనతో మరో 15రోజుల పాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని అధిష్టానం నిర్ణయించింది.

గతానికి భిన్నంగా ఈసారి పూర్తిగా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో దేశంలో మరెక్కడా లేనివిధంగా గత అయిదేళ్ళలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.138 కోట్లు ఖర్చు చేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ. 5లక్షల ప్రమాద భీమా సౌకర్యం




కల్పిస్తున్నారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ మొదటి స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం...

1). నెల్లూరు సిటీ - 1,46,966
2). పాలకొల్లు - 1,44,992
3). ఆత్మకూరు - 1,34,584
4). రాజంపేట - 1,29,783
5). కుప్పం - 1,28,496
6). ఉండి - 1,14,443
7). గురజాల - 1,08,839
8). వినుకొండ - 1,05,158
9). మంగళగిరి - 1,04,122
10). కళ్యాణ దుర్గం - 1,00,325

సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి.

## సంక్రాంతి సినిమాలకు టికెట్ ధరల పెంపు?

ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతికి విడుదలయ్యే సినిమాల టిక్కెట్ల ధరలు భారీగా పెరగనున్నాయని ఒక అంచనా. ఈ సంక్రాంతికి ముగ్గురు అగ్ర హీరోలు నటించిన సినిమాలు రిలీజవుతుండగా టికెట్ పెంపుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ శంకర్ దర్శకత్వంలో



అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. అలాగే నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్, విక్టరీ వెంకటేష్ నటించిన సంక్రాంతికి వస్తున్నాం పోటీబరిలో ఉన్న పెద్ద సినిమాలు. అందువల్ల వీటికి తొలి వారం టికెట్ ధరల పెంపు వర్తించనుందని భావిస్తున్నారు. రామ్‌చరణ్ గేమ్ ఛేంజర్ అసాధారణ బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రం. దీని కోసం నిర్మాత దిల్ రాజు రాజీ అన్నదే లేకుండా బడ్జెట్ వెచ్చించారు. అందువల్ల గేమ్ ఛేంజర్ నిస్సందేహంగా పండుగకు అతి పెద్ద చిత్రం. అలాగే మల్టీప్లెక్స్‌లలో రూ.175 పెంచుతారు. 1 ఎ.ఎం. నుండి షెడ్యూల్ చేసిన బెనిఫిట్ షోల కోసం టికెట్ ధర రూ. 600 (జీఎస్టీతో కలిపి) వరకూ ఉంటుందని అంచనా.

## వినోద ప్రపంచంలో వర్ధమాన తార

ఇనాయా సుల్తానా తన ఇటీవలి నూతన సంవత్సర శుభాకాంక్షలు 2025తో తన అభిమానులను ఆకర్షించింది. రాబోయే సంవత్సరానికి తన ఆశలు మరియు లక్ష్యాలను ఆమె వ్యక్తం చేస్తున్నప్పుడు ఆమె శైలి మరియు చక్కదనం మెరుస్తున్నాయి. ఇనాయా సుల్తానా వినోద ప్రపంచంలో వర్ధమాన తార. ఆమె చేసే ప్రతి పనిలో ఆమె శైలి మరియు దయను ప్రదర్శిస్తుంది. ఆమె అందం మరియు ఆత్మవిశ్వాసం ఆమెను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఆమె తన అద్భుతమైన రూపాన్ని ఎలా మెయింటెయిన్ చేస్తుందో అని అభిమానులు తరచుగా ఆశ్చర్యపోతారు. సెప్టెంబర్ 2022లో ఇండియన్ రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 6లో ఇనాయ మొదటిసారిగా దృష్టిని ఆకర్షించింది. ఇనాయ తన నటనా ప్రయాణాన్ని సినిమాల్లో ప్రారంభించింది. ఇండస్ట్రీలో తన పేరును నిలబెట్టుకోవడానికి చాలా కష్టపడింది. ఆమె చెప్పుకోదగ్గ ప్రదర్శనలు ఆమెకు గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. 2023లో వాలెంటైన్స్ నైట్ చిత్రంలో నటించింది. ఈ పాత్ర ఆమె ప్రతిభను మరియు అంకితభావాన్ని ప్రదర్శించింది. ఆమె 2022లో బుజ్జి ఇలా రాలో కూడా కనిపించింది. ఈ సినిమాలు ఆమెకు పెరుగుతున్న ప్రజాదరణకు దోహదపడ్డాయి. తాజాగా, ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో న్యూ ఇయర్ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇనాయ యొక్క క్యాప్షన్ ఆమె కొత్త సంవత్సర శుభాకాంక్షలను సూచిస్తుంది. ఆమె ప్రతికూలతను తగ్గించి, సానుకూల సంబంధాలపై దృష్టి పెట్టాలని నొక్కి చెప్పింది. ఆమె మాటలు చాలా మంది ఫాలోవర్స్‌కి వినిపించాయి. ఆమె ముక్కుసూటి వైఖరిని అభిమానులు మెచ్చుకున్నారు.



## మన సాగర్ గాడి లవ్వు.. ఎంత క్యూట్‌గా ఉందో..


టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేని.. ఇప్పుడు మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేమ్ మహేష్ బాబు.పి దర్శకత్వంలో ఆర్‌ఎపివో 22 సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఏజ్ స్టోరీతో ఫీల్ గుడ్ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమాలో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. మూవీలో రామ్.. సాగర్ రోల్ లో నటిస్తున్న విషయం తెలిసిందే. కొద్ది రోజుల క్రితం మేకర్స్ రామ్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తూ.. మీకు సుపరిచితుడు మీలో ఒకడు మీ సాగర్ అంటూ పరిచయం చేశారు. ఇప్పుడు న్యూ ఇయర్



సందర్భంగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. నేడు స్పెషల్ పోస్టర్ ను విడుదల చేశారు. భాగ్యశ్రీ బోర్సే లుక్‌ను రివీల్ చేశారు. మన సాగర్ గాడి లవ్.. మహాలక్ష్మి అంటూ హీరో హీరోయిన్లు ఉన్న క్రేజీ పోస్టర్ ను రిలీజ్ చేశారు.

క్రీడా వాయిస్

## రోహిత్ తప్పుకుంటే టెస్టు కెప్టెన్ ఎవరు?



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఓవైపు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఓ టెస్టు గెలిచి రెండు టెస్టులు ఓడిపోయింది. ఇప్పుడు తప్పక గెలవాల్సిన సిడ్నీ టెస్టులో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. అయితే అన్నింటి కంటే పెద్ద సమస్యగా మారిన టెస్టు జట్టు కెప్టెన్సీ విషయంలో బీసీసీఐ సైతం మల్లగుల్లాలు పడుతోంది. టీమిండియాలో ఉన్న పరిమిత ఆప్షన్లే అందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దీంతో రోహిత్ శర్మ సిడ్నీ టెస్టు తర్వాత తప్పుకుంటే కొత్త కెప్టెన్ ఎవరన్న చర్చ జరుగుతోంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్ లో ప్రస్తుతం కంగారూలు 2-1 ఆధిక్యంలో ఉన్నారు. సిడ్నీలో ఎల్లుండి ప్రారంభమయ్యే చివరి టెస్టులో భారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్ లో గెలిస్తే సిరీస్ సమం చేసే అవకాశాలు, అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ రేసులో నిలిచే అవకాశాలు ఉంటాయి. అయితే ప్రస్తుతం టీమిండియా ఫామ్, కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత ప్రదర్శన, ఇతర ఆటగాళ్ల ఫామ్ ఇలా ఎటు చూసినా ఆందోళనకర పరిస్థితులే నెలకొన్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మ తప్పుకుంటే పరిస్థితి మరింత దారుణంగా మారనుంది.సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మతో పాటు కోహ్లీ కూడా జట్టుకు గుడ్ బై చెప్పే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ చివరి నిమిషంలో నిర్ణయం మార్చుకుంటే తప్ప భారత్ కు కొత్త కెప్టెన్ ను వెతుక్కోక తప్పని పరిస్థితి. దీంతో పెర్త్ టెస్టులో కెప్టెన్సీ తీసుకుని భారత్ ను గెలిపించిన పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఇప్పుడు టెస్టు జట్టు కెప్టెన్సీ ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు. ప్రస్తుతం జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉన్న బుమ్రా కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. అయితే బుమ్రా తరచూ గాయాల పాలవుతుండటం, జట్టుకు అందుబాటులో ఉండకపోవడంతో అతన్ని నమ్మి టెస్టు కెప్టెన్సీ అప్పజెప్పే పరిస్థితీ లేదు. దీంతో బీసీసీఐ ఆలోచనలో పడింది. ఇందుకు బీసీసీఐ వద్ద ఉన్న మరో పరిష్కారం కెప్టెన్సీ విభజన.

## హార్దిక్ పాండ్యా కంటే నితీష్‌కుమార్‌రెడ్డి ఎంతో నయం: సునీల్ గవాస్కర్



టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డిపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కంటే నితీష్ కుమార్ రెడ్డి ఎంతో నయమని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ పాండ్యా కెరీర్ ఆరంభంలో ఆడిన దానికంటే నితీష్ కుమార్ రెడ్డి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడని కితాబిచ్చాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా జరిగిన నాలుగో టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి అద్భుత శతకం సాధించాడు. తొలి ఆసీస్ పర్యటనలోనే అసాధారణ బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్నాడు. ఈ శతకం నేపథ్యంలో నితీష్ కుమార్ రెడ్డిని గవాస్కర్ కొనియాడాడు.'మెల్‌బోర్న్ టెస్ట్ భారత క్రికెట్‌లో ఓ అసాధారణ ఆటగాడిని వెలుగులోకి తెచ్చింది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున మెరుగైన ప్రదర్శన చేసి నితీష్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన రికార్డ్ లేకున్నా.. అజిత్ అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ ఈ తెలుగు కుర్రాడిని టెస్ట్‌లకు ఎంపిక చేసింది. ఇందుకు భారత సెలెక్టర్లను అభినందించాలి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లోనే అతనిలో పట్టుదల కనిపించింది. పరిస్థితులకు తగ్గట్లు రాణించే సత్తా ఉందని అర్థమైంది. ఆ తర్వాత అంచనాలకు తగ్గట్లు ముందుకు సాగాడు. కెరీర్ ఆరంభంలో హార్దిక్ పాండ్యా ఆడిన దానికంటే నితీష్ రెడ్డి మెరుగైన ప్రదర్శన చేస్తున్నాడు. హార్దిక్ బ్యాకప్ ప్లేయర్ కోసం టీమిండియా ఎన్నో ఏళ్లు అన్వేషిస్తోంది. ఆ అవకాశాన్ని నితీష్ అందిపుచ్చుకున్నాడు.'అని సునీల్ గవాస్కర్ చెప్పుకొచ్చాడు. మెల్‌బోర్న్ టెస్ట్‌లో నితీష్ అద్భుత శతకంతో టీమిండియాను ఆదుకున్నా ఓటమి తప్పలేదు. 184 పరుగుల భారీ తేడాతో చిత్తయ్యింది. కనీసం ఓటమి నుంచి గట్టెక్కే అవకాశం ఉన్నా టీమిండియా ఉపయోగించుకోలేకపోయింది. మరో 10 ఓవర్లు ఆడి ఉంటే ఈ మ్యాచ్ డ్రాగా ముగిసేది. ఈ ఓటమితో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆసీస్ 2-1తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య ఆఖరి టెస్ట్ శుక్రవారం(జనవరి 3) నుంచి ప్రారంభం కానుంది.

## ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్ విధ్వంసం !

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మ(96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్స్‌లతో 170) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో పంజాబ్ జట్టుకు సారథ్యం వహిస్తున్న అభిషేక్ శర్మ..సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 96 బంతుల్లో 22 ఫోర్లు, 8 సిక్స్‌లతో వీరవిహారం చేశాడు. అతనికి తోడుగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్(95 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్స్‌లతో 125) సెంచరీతో రాణించాడు. దాంతో ఈ మ్యాచ్‌లో పంజాబ్ 57 పరుగుల తేడాతో విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 424 పరుగుల భారీ స్కోర్ చేసింది.అన్మోల్ మల్హోత్రా(45 బంతుల్లో 6 ఫోర్లతో 48 నాటౌట్), సన్వీర్ సింగ్(29 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 40 నాటౌట్) దూకుడుగా ఆడారు. సౌరాష్ట్ర బౌలర్లలో ప్రణవ్ కరియా 4 వికెట్లు తీయగా.. ధర్మేంద్ర సిన్హా ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన సౌరాష్ట్ర నిర్ణీత 50 ఓవర్లలో 367 పరుగులకు కుప్పకూలింది. అర్పిత్ వసవడ(88



బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 104) సెంచరీతో రాణించగా.. హర్విక్ దేశాయ్(33 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీతో రాణించాడు. సన్వీర్ సింగ్(3/37) మూడు వికెట్లు తీయగా.. బల్తేజ్ సింగ్(2/59), రఘు శర్మ(2/51) రెండేసి వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ, నమన్ ధీర్ తలో వికెట్ తీసారు. ప్రభ్‌సిమ్రాన్ సింగ్, అభిషేక్ శర్మ 298 పరుగుల రికార్డ్ ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని అందించారు.

## క్రికెట్‌లో రాణిస్తే ప్రచారం అక్కర్లేదు

### ఎంఎస్ ధోని..!



సోషల్ మీడియాలో చాలా అరుదుగా యాక్టివ్‌గా ఉండే స్టార్లలో భారత లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ కూడా ఒకడు. ధోని 2020లో తన అంతర్జాతీయ క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. అయితే అతను ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరపున ఆడుతున్నాడు. తాజాగా ఇంత తక్కువ సోషల్ మీడియా ప్రొఫైల్‌ను ఎలా మెయింటెన్ చేస్తున్నాడని ఓ వ్యక్తి ధోనిని అడిగాడు. అప్పుడు ధోని చాలా నిజాయితీగా సమాధానం ఇచ్చాడు. తనను తాను ప్రమోట్ చేసుకోవాలని తన మేనేజర్లు తనపై ఒత్తిడి తెస్తారని, అయితే తన ఆట బాగుంటే తనకు పీఆర్ (పబ్లిక్ రిలేషన్స్) అవసరం లేదని ధోని పేర్కొన్నాడు. "నేను ఎప్పుడూ సోషల్ మీడియాకు పెద్ద అభిమానిని కాదు. అంతటా నాకు వేర్వేరు మేనేజర్లు ఉన్నారు. వారందరూ పుష్ చేస్తూనే ఉన్నారు. నేను 2004లో ఆడటం ప్రారంభించాను. ప్రచారం చేసుకోవాలని మేనేజర్లు సూచించేవారు. నేను మంచి క్రికెట్ ఆడితే, నాకు పీఆర్ అవసరం లేదనే సమాధానం కూడా నా దగ్గర ఉంది" అని యూరోగ్రిప్ ట్రెడ్ టాక్స్‌లో ధోని పేర్కొన్నాడు.భారత జట్టు గొప్ప కెప్టెన్లలో ఎంఎస్ ధోనీ ఒకరు. టి20 ప్రపంచ కప్ (2007), ఓడిఐ ప్రపంచ కప్ (2011), ఛాంపియన్స్ ట్రోఫీ (2013) మూడు ప్రధాన ఐసీసీ వైట్-బాల్ టైటిళ్లను గెలుచుకున్న ఏకైక కెప్టెన్‌గా లెజెండ్ గా ధోని నిలిచాడు. ధోని భారత్ ఎన్నో చిరస్మరణీయమైన విజయాలను అందించాడు. అతను చెన్నై సూపర్ కింగ్స్‌ను ఐదు ఐపిఎల్ టైటిల్‌ను సంపాదించి పెట్టాడు. 2023లో ఫ్రాంచైజీకి టైటిల్‌ని అందించిన తర్వాత ధోనీ సిఎస్‌కె కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. కెప్టెన్ బాధ్యతలను రుతురాజ్ గైక్వాడ్ అప్పగించారు. అయితే జట్టు సరిగా రాణించకపోవడంతో మళ్లీ ధోనినే కెప్టెన్సీ అప్పగించారు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు 43 ఏళ్ల ధోనిని సీఎస్కే అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఉంచుకుంది. ఫ్రాంచైజీలు ఐదేళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడని పక్షంలో తమ ఆటగాళ్లను అన్‌క్యాప్డ్ కేటగిరీలో ఉంచుకునేందుకు ఐపీఎల్ కొత్త నిబంధనను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com